హైదరాబాద్ వార్త

అభివృద్ధి ఇక నలు దిక్కులా..?

- ఇప్పటి వరకూ హైటెక్ సిటీకే పరిమితం
- విమర్శలతో సర్కారు దిద్దుబాటు చర్యలు
- ప్రజా వినతులకు ఇక మరింత ప్రాధాన్యం

ఉప్పల్ రింగ్ రోడ్డు వద్ద 660 మీటర్ల పొడవున నిర్మాణమవుతున్న స్కైవాక్

హైదరాబాద్, ఆగస్టు 12 ప్రభాతవార్త : హైదరాబాద్ అభివృద్ధి ఒక వైపునకా? తమ వైపు చేయరా?! అంటూ స్థానికుల నుండి వస్తున్న వినతులపై రాష్ట్ర సర్కారు దిగి వస్తోంది. హైదరాబాద్ అంటే హైటెక్ సిటీయేనా? అక్కడ అభివృద్ధి చేస్తున్నారేంటని పెద్ద ఎత్తున విమర్శలు వచ్చాయి. దీంతో ఆ విమర్శలను తుడుచుకునేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. జిహెచ్ ఎంసి నలు దిక్కులా అన్ని ప్రాంతాలను బాగు చేసుకుందామని, ఏ ఒక వైపునకో పరిమితం కావడం లేదని స్థానిక శాసన సభ్యులు, అధికారుల ద్వారా చెప్పించే ప్రయత్నం చేస్తోంది. ముందు తూర్పు దిక్కు నుండి ఆ పనులను ప్రారంభం చేయించింది. వచ్చే అసెంబ్లీ ఎన్నికల నాటికి హైదరాబాద్ నగరం నలు దిక్కులా అభివృద్ధి చెంది ఉండేలా జాగ్రత్త పడుతోంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వచ్చే నిధులన్నీ సింహ భాగం తెలంగాణ వైపునకే ఖర్చు పెట్టారని.. హైటెస్ సిటీ, మాధాపూర్, కొండాపూర్ వైపునకే నిధులు తరలించారని పలువురు గుర్తు చేస్తున్నారు. నిధులు గుమ్మరించినందుకే సైబర్‌టవర్స్ లాంటి భవనాలు సాకారం అయ్యాయని చెబుతున్నారు. ఇలాంటి అపవాదు నుండి బయటపడేందుకు నలు దిక్కులా చేయాల్సి ఉన్న పనులపై దృష్టి సారించింది. నిత్యం వేలాది మంది రాకపోకలు సాగించే హైదరాబాద్ మాధాపూర్‌లోని మౌండ్ స్పేస్ జంక్షన్ ప్రాంతంలో పాద చారుల కోసం ఆకాశ మార్గాన అధునాతన రీతిలో అదీ ఆకాశ మార్గాన పొడవైన రహదారి నిర్మాణంలో ఉంది. ఇలాంటి ఆకాశ మార్గాలు ఒక్క మైండ్ స్పేస్‌కే పరిమితం కావడం లేదు. ఉప్పల్ రింగ్ రోడ్డు లోనూ నిర్మాణం పూర్తి చేసుకుంది. అభివృద్ధి అనేది ఏ తూర్పు భాగానికో ఉత్తర భాగానికో పరిమితం చేయకుండా అన్ని వైపులా అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం ద్వారా విమర్శకుల నోళ్లు మూయించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది.

200 కోట్లలో రామంతాపూర్ ఫ్లై ఓవర్ పనులు

ఉప్పల్ రింగ్ రోడ్డు ఆధునికతను సంతరించుకుంటోంది. ఈ రహదారిలో ఎలివేటెడ్ కారిడార్ పనులు శర వేగంగా సాగుతున్నాయి. ఎల్‌బినగర్ జోన్ ఉప్పల్ ప్రాంతం అభివృద్ధి దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటొంది. దీంతో అటు మేడ్చల్ ఇటు ఉప్పల్ ప్రాంత నియోజకవర్గాల రూపు రేఖలు మారిపోతున్నాయి. రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో ఆరాంఘర్ జంక్షన్‌ను సుందరీకరణ కోసం ప్రభుత్వం 2 కోట్ల 63 లక్షల నిధుల కేటాయింపునకు సూత్రప్రాయంగా అంగీకారం తెలిపింది. ఇటు తూర్పు దిశను తీసుకుంటే ఉప్పల్ రింగ్ రోడ్డు నుండి వరంగల్ హైవే వైపునకు నారపల్లి వరకు వరంగల్ జాతీయ రహదారి పై సుమారుగా రూ. 550 కోట్లతో ఎలివేటెడ్ కారిడార్ ను నిర్మిస్తున్నారు. ఉప్పల్ రామాంతపూర్ మార్గం లోనూ ఉప్పల్ ఐడిఏ నుండి స్టేడియం మీదుగా రామాంతపూర్ రహదారిలో సుమారుగా రూ. 200 కోట్లతో ఫ్లై ఓవర్ నిర్మాణం కోసం కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ చేత శంకుస్థాపన చేశారు. అంతే కాకుండా హబ్సీగూడ నుండి నాగోల్ వెళ్లే దారిలో ఉప్పల్ చౌరస్తాలో అధునాతన ఫ్లై ఓవర్ నిర్మాణాలు పూర్తి అయ్యాయి. రింగ్ రోడ్డులోనే రూ. 50 కోట్లతో స్కై వాక్ ఫ్లై ఓవర్ పనులు చేపట్టడంతో హైదరాబాద్ తూర్పు దిశగానూ అభివృద్ధిలో దూసుకుపోతోంది. గతంలో నాచారం , లేదా బాలానగర్ జీడిమెట్ల వైపు మాత్రమే పారిశ్రామిక వాడలు ఉండేవి. ఇప్పుడు ఆ పరిస్థితి లేకుండా పోతుంది. ఇందుకు కారణం అటు మేడ్చల్, మల్కాజ్‌గిరి వైపు పారిశ్రామిక వాడలు ఏర్పాటు చేయిస్తోంది. బిబీనగర్ ఏయిమ్స్ అలాగే సుప్రసిద్ధ తెలంగాణ ఆలమం యాదాద్రి కూడా ఇదే మార్గం మీదుగా వెళ్లాల్సి రావడంతో హరితహారం కార్యక్రమాలను తీసుకోవడంతో పాటు ఇక్కడి రింగ్ రోడ్లను సుందరంగా తీర్చి దిద్దుతున్నారు. హైదరాబాద్ ఎల్‌బినగర్ జోన్ ఉప్పల్ సర్కిల్‌లో హైదరాబాద్ భూపాలపట్నం అర్బన్ పరిధిలో రద్దీని తగ్గించడానికి నేషనల్ హైవే 163 వద్ద ఆరు లైన్ల తో ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం చేపట్టనున్నారు. ఈపిసి ప్రాతిపదికన చేపట్టనున్న ఈ కారిడార్ పనులకు గాను రూ. 7.95 కిలోమీటర్ల నుండి 14.20 కిలోమీటర్లకు పెంచనున్నారు. ఇక సరూర్‌నగర్ నుండి హయత్ నగర్ వయా ఇండోర్‌స్టేడియం వరకు 30 మీటర్ల రోడ్డు వెడల్పు చూపట్టనున్నారు. ఉప్పల్ భగాయత్‌లోని పోలాలు ఇప్పుడు అభివృద్ధికి నోచుకుంటున్నాయి. హెచ్ఎండిఏ లే అవుట్లతో ఈ ప్రాంత భూముల ధరలకు రెక్కలు వచ్చాయి. ఇటీవల జరిగిన వేలంలో గజం భూమి రూ. లక్షకు పైగానే పోయింది. ఇక్కడ హెచ్ఎండిఏ లే అవుట్లు రావడంతో భూముల విలువ ఒక్కసారిగా పెరిగిందని రియల్టర్లు చెప్పుకుంటున్నారు.

గోల్కొండ కోటలో స్వాతంత్ర్య

దినోత్సవ ఏర్పాట్ల పరిశీలన

హైదరాబాద్, ఆగస్టు 12 ప్రభాతవార్త : గోల్కొండ కోటలో నిర్వహిం చనున్న స్వాతం త్ర్య దినోత్సవ ఏర్పాట్లను ప్రభు త్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్‌కుమార్ పరిశీలించారు. పోలీసు, జిహెచ్ఎంసి, ఆర్అండ్‌బి, సాంస్కృతిక,రెవెన్యూ శాఖల అధికారులతో వేడుకల ఏర్పాట్లపై సీఎస్ సోమేశ్‌కుమార్ సమీక్ష చేశారు. స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉండేలా భద్రత, ట్రాఫిక్ నిర్వహణకు తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. ఈనెల 15వ తేదీ ఉదయం ముఖ్యమంత్రి కెసిఆర్..గోల్కొండ కోటలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తారని తెలిపారు. సోమేశ్‌కుమార్ వెంట నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్, స్పెషల్ సెక్రటరీ అరవింద్‌కుమార్, ఇంటెలిజెన్స్ చీఫ్ అనిల్‌కుమార్ ఉన్నారు.

దత్తన్నకు రాఖీ కట్టిన అంధ విద్యార్థినిలు



దేవనార్ అంధుల పాఠశాలలో విద్యార్థినులతో రాఖీ కట్టించు కున్న హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ

బేగంపేట.. బేగంపేట మయూరి మార్గ్‌లో ఉన్న దేవనార్ అంధుల పాఠశాలను హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ శుక్రవారం సందర్శించారు. రాఖీ పౌర్ణమిని పురస్కరించుకొని గవర్నర్ దేవనార్ పాఠశాలకు విచ్చేసారు. విద్యార్థినులతో ఆయన ముచ్చటించారు. వారితో రాఖీలు కట్టించుకుని స్వీట్లు పంచారు. ఈ సందర్భంగా దేవనార్ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థినీ, విద్యార్థినులకు గవర్నర్ బండారు దత్తాత్రేయ, వి.బి.ఫౌండేషన్ ఛైర్‌పర్సన్ బండారు విజయలక్ష్మితో కలిసి నోటు పుస్తకాలను పంపిణీ చేసారు.

మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్‌కు రాఖీ కడుతున్న తోబుట్టువులు

ట్రాఫిక్ హోంగార్డుకు రాఖీ కట్టుతున్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి సతీమణి కావ్యరెడ్డి

కానిస్టేబుల్‌కు రాఖీ కట్టిన కిషన్‌రెడ్డి సతీమణి

హైదరాబాద్, ఆగస్టు 12 ప్రభాతవార్త : తెలుగు రాష్ట్రాల్లో రాఖీ పౌర్ణమి వేడుకలు అట్టహాసంగా కొనసాగుతున్నాయి. నగరంలోని బర్కత్‌పుర చౌరస్తా వద్ద విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ హోంగార్డు ప్రసాద్‌కు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి సతీమణి కావ్యరెడ్డి రాఖీ కట్టారు. స్వీట్ తినిపించి రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. తోబుట్టువులకు దూరంగా ఉదయం నుంచి డ్యూటీలో నిమ్మగ్నమై విధులు నిర్వర్తిస్తున్న తన దగ్గరకు కిషన్‌రెడ్డి సతీమణి కావ్యరెడ్డి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపినందుకు ట్రాఫిక్ హోంగార్డు ప్రసాద్ సంతోషం వ్యక్తం చేశారు.

ఎంఎంటీఎస్ రైళ్లు రద్దు

హైదరాబాద్, ఆగస్టు 12 ప్రభాతవార్త : ఈనెల 14వ తేదీ ఆదివారం 34 ఎంఎంటిఎస్ రైళ్లను రద్దు చేయనున్నట్లు దక్షిణమధ్య రైల్వే ప్రకటించింది. ప్రయాణికులు లేకపోవడం వల్ల ఈ మేరకు ఫలక్‌నుమా-లింగంపల్లి, సికింద్రాబాద్-లింగంపల్లి, నాంపల్లి-లింగంపల్లి, ఫలక్‌నుమా-నాంపల్లి తదితర రూట్‌లో నడిచే రైళ్లు రద్దు కానున్నాయని దక్షిణమధ్య రైల్వే సీపీఆర్వో సిహెచ్ రాకేష్ తెలిపారు. అలాగే తిరుపతి-గుంతకల్ రైలు శుక్రవారం నుంచి 19వ తేదీ వరకు ధర్మవరం-గుంతకల్ మీదుగా, గుంతకల్-తిరుపతి రైలు శుక్రవారం నుంచి 19 వరకు గుంతకల్-ధర్మవరం మీదుగా తాత్కాలికంగా రద్దు చేసినట్లు తెలిపారు.

15న పార్కుల్లోకి ఉచిత ప్రవేశం

భారత స్వతంత్ర వజ్రోత్సవాలు.. నగరవాసులకు హెచ్ఎండిఎ ఆఫర్

హైదరాబాద్, ఆగస్టు12 ప్రభాత వార్త : భారత స్వతంత్ర వజ్రోత్సవాల సందర్భంగా నగరవాసులకు హెచ్ఎండిఎ ఆఫర్ ప్రకటించింది. ఆగస్టు 15న నగరంలోని హెచ్ఎండిఎ పరిధిలో ఉన్న అన్ని పార్కుల్లో ఉచితంగా ప్రవేశించేలా ఏర్పాట్లు చేసింది. సాధారణ రోజు ల్లో అయితే ఉద్యానవనాల్లో ప్రవేశం కోసం టికెట్‌కు డబ్బులు వసూలు చేస్తా రు. 75 వసంతాలత స్వాతంత్ర్య వేడుకలను పురస్కరించుకొని 15వ తేదీన ఒక్క రోజు నగరవాసులు, పర్యాటకులకు ఉచిత సదుపాయాన్ని కల్పిస్తున్నట్లు హెచ్ఎండిఎ అధికారులు తెలిపారు. నగరంలోని లుంబిని పార్కు, ఎన్టీఆర్ గార్డెన్, సంజీవయ్య పార్కు, లేక్‌వ్యూ పార్కు, మెల్కొటే పార్కు,ప్రియదర్శిని పార్కు, రాజీవ్‌గాంధీ పార్కు, పటేల్‌కుంట పార్కు, లంగర్ హౌస్ పార్కు, చిన్నతాళ్లకుంట పార్కులో ఉచిత ప్రవేశాన్ని కల్పించనున్నట్లు అధికారులు తెలిపారు.

నేడు, రేపు శ్రీవారి లడ్డూ ప్రసాదం విక్రయం

సైఫాబాద్, ఆగస్టు 12 ప్రభాతవార్త: టిబర్టి వద్దగల టిటిడి (తిరుమల తిరుపతి దేవస్థానములు) శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయంలో శని, ఆదివారాల్లో శ్రీవారి లడ్డూ ప్రసాదాలు విక్రయం జరుగుతుంది. తిరుమల నుంచి ప్రత్యేకంగా తీసుకువచ్చిన లడ్డూ ప్రసాదాలు శనివారం ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు, ఆదివారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విక్రయించబడునని టిటిడి ఎఇఒ జగన్‌మోహన్‌చారి తెలిపారు. ఈ అవకాశాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

జూబ్లీహిల్స్ పెద్దమ్మ టెంపుల్ వద్ద కారు బీభత్సం

హైదరాబాద్, ఆగస్టు 12, ప్రభాతవార్త: నగరంలోని జూబ్లీహిల్స్ పెద్దమ్మ టెంపుల్ దగ్గర శుక్రవారం తెల్లవారుజామున ఓకారున బీభత్సం సృష్టించిఆంది. అతివేగంతో దూసుకొచ్చిన కారు అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టింది. ఎయిర్‌బెలూన్ ఓపెన్ కావడంతో ప్రాణా పాయం తప్పింది. మద్యం మత్తులో కారు నడిపినట్లు అను మానం వ్యక్తం చేస్తున్నారు. సమాచారం అందించిన వెంటనే పోలీసులు అక్కడకు చేరకుని వారు నడిపిన వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసిన పోలీసులు బీభత్సం సృష్టించిన కారు పోలీసులు స్టేషన్‌ను తరలించారు.

ఉజ్జయినీ మహాకాళి అమ్మవారికి ఛప్పన్ భోగ్

58 రకాల స్వీట్లతో ఉజ్జయినీ మహాకాళీ అమ్మవారి అలంకరణ

బేగంపేట ఆగస్టు 12, ప్రభాతవార్త : సికింద్రాబాద్ ఉజ్జయినీ మహాకాళీ అమ్మ వారికి శ్రావణమాసం మూడవ శుక్రవారం సందర్భంగా 58 రకాల స్వీట్లతో (ఛప్పన్ భోగ్) అలంకరించారు. ఈ సందర్భంగా శుక్రవారం అమ్మ వారిని పెద్ద సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. శుక్రవారం సందర్భంగా అమ్మ వారి ఆలయాన్ని వివిధ రకాలైన పూలతో అందంగా అలంకరించారు.

శతాబ్ది ఎక్స్‌ప్రెస్ రైలులో విస్టా డోమ్ బోగి ఏర్పాటు

ఛార్జీ రూ. 2,110

హైదరాబాద్, ఆగస్టు 12 ప్రభాతవార్త : కరోనా నంక్షోభ సమయంలో రద్దు చేసిన రైళ్లను రైల్వే శాఖ క్రమంగా పునరుద్ధరిస్తోంది. తాజాగా నెంబర్ 12026/12025 సికింద్రాబాద్ - పూణే - సికింద్రాబాద్ శతాబ్ది ఎక్స్‌ప్రెస్ రైలును ఈ నెల 10వ తేదీ నుండి ఇరువైపులా పునరుద్ధరించారు. కాగా ఈ ఎక్స్‌ప్రెస్ రైలుకు అదనపు హంగును జోడించారు. ప్రకృతి అందాలను వీక్షిస్తూ ప్రయాణించే వారి కోసం కొత్తగా విస్టా డోమ్ బోగీని ఏర్పాటు చేశారు. దక్షిణ మధ్య రైల్వే పరిధిలో విస్టాడోమ్‌ను కలిగి ఉన్న మొదటి రైలు సికింద్రాబాద్ - పూణే- శతాబ్ది ఎక్స్‌ప్రెస్ కావడం గమనార్హం. ఈ విస్టా డోమ్ బోగిలో ప్రయాణానికి సికిం ద్రాబాద్ నుంచి పూణేకి ఒక్కొక్కరికీ చార్జీ రూ. 2,110గా నిర్ణయించారు. విస్టా డోమ్ బోగీకి ప్రయాణికుల నుంచి ఆదరణ లభిస్తోందని రైల్వే వర్గాలు చెబుతున్నాయి. కాగా ఈ శతాబ్ది ఎక్స్‌ప్రెస్ రైలు సికింద్రాబాద్‌లో మధ్యాహ్నం 2.45 గంటలకు బయలుదేరి రాత్రి 11.10 గంటలకు పూణే చేరుకుంటుందని, అటు పూణేలో ఉదయం 6 గంటలకు బయలుదేరి మద్యాహ్నం 2.20 గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుందని మంగళవారం మినహా వారంలో అన్ని రోజులు ఈ రైలు నడుస్తుందని రైల్వే వర్గాలు పేర్కొంటున్నాయి.

ముమ్మరంగా డబుల్ సర్వే

దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలిస్తున్న సిబ్బంది

జిల్లాస్థాయిలో కలెక్టర్ కన్వీనర్‌గా ఎమ్మెల్యేలతో కమిటీ

ఒక్కో అసెంబ్లీలో వెయ్యిమంది లబ్ధిదారుల ఎంపిక

హైదరాబాద్, ఆగస్టు 12, ప్రభాతవార్త: రాష్ట్ర వ్యాప్తంగా 2.91లక్షల డబుల్ బెడ్‌రూం ఇళ్లు మంజూరయ్యాయి. ఇందులో లక్ష ఇండ్లు జిహెచ్ఎంసి పరిధిలో నిర్మిస్తున్నారు. ఇప్పటికే 60వేల ఇళ్ల నిర్మాణం పూర్తయ్యింది. జిహెచ్ఎంసి పరిధిలో ఇప్పటికే కేటాయించిన ఇల్లు మూడువేలకుపైగా ఉన్నాయి. 2018 ఎన్నికలకు ముందు జిహెచ్ఎంసి పరిధిలో రెండు పడకల ఇళ్లకోసం ఆరు లక్షలకుపైగా దరఖాస్తులు వచ్చాయి. నియోజకవర్గాల వారీగా దరఖాస్తులను వేరు చేసిన జిహెచ్ఎంసి సిబ్బంది, క్షేత్రస్థాయి పరిశీలనకు శ్రీకారం చుట్టారు. ఓటర్ గుర్తింపు కార్డు, ఆధార్‌కార్డు, ఇతరత్రా వివరాలు సేకరిస్తున్నారు. గ్రేటర్ లోని 24నియోజకవార్గల్లో మొదటి విడగా ఒక్కో అసెంబ్లీ పరిధిలో 1000 నుంచి 1100మంది లబ్ధిదారులను ఎంపిక చేయనున్నట్లు అధికారులు తెలుపుతున్నారు. అయితే లబ్ధిదారుల ఎంపిక, ఇళ్ల కేటాయించపునకు సంబం ధించి గృహనిర్మాణశాఖ వేర్వేరుగా జారీ చేసిన మూడు జీవోలు కీలకమని, జిహెచ్ ఎంసి, రెవెన్యూ విభాగాలు చెబుతున్నాయి. ఆమూడు జీవోలల్లో పేర్కొన్న మార్గదర్శకాల ఆధారంగా అర్హత ఉన్న వారి జాబితా సిద్ధం చేస్తామని ,లాటరీ ద్వారా లబ్ధిదారుల ఎంపిక జరుగుతుందని అధికారులు తెలుపుతున్నారు.

అర్హుల ఎంపికకు మార్గదర్శకాలు

- జిహెచ్ఎంపి పరిధిలోని చిరనామాతో ఆధార్‌కార్డు ,తెల్లరేషన్‌కార్డు కలిగి ఉండాలి. 2018 అసెంబ్లీ ఎన్నికల ఓటరు జాబితాలో దరఖాస్తు దారుడి పేరు ఉండాలి
- రూరల్ హౌజింగ్, అర్బన్ హౌసింగ్, ఇందిరమ్మ, జేఎన్ఎన్‌యూఆర్ఎం, ఐహెచ్ఎస్‌డిపి, వాంబే, రాజీవ్ గృహకల్ప,గతంలో ప్రభుత్వ అమలు చేసిన పక్కా ఇళ్ల పథకాల్లో లబ్దిదారులై ఉండకూడదు. గతంలో పక్కా ఇళ్లు పొందన వారి వివరాలు సమగ్రంగా పరిశీలిస్తారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన
- హౌసింగ్ ఫర్ ఆల్ పథకం విధివిధానాలు లబ్దిదారుల ఎంపికలో పరిశీలిస్తారు
- పిఎంఏవై కింద గృహరుణాల్లో సబ్సిడీ పొందిన వారు రెండుపడకల ఇళ్లు పొందేందుకు అనర్హులు. ఇళ్లులేని, గుడిసెలు, కచ్చా ఇళ్లు, అద్దె ఇళ్లలో నివసించే వారు రెండు పడకల ఇళ్లు పొందేందుకు అర్హులు. గ్రామీణ ప్రాంతాల్లో ఎస్సీ, ఎస్టీలకు 50శాతం, మైనార్టీలకు ఏడుశాతం, మిగతా ఇళ్లు ఇతరులకు కేటాయిస్తారని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఇళ్ల కేటాయింపులో పట్టణ ప్రాంతల్లో ఎస్సీ17, ఎస్టీ 6,మైనార్టీలకు 12శాతం రిజర్వేషన్ ఉంటుంది. ఆయా వర్గాలకు సంబంధించి స్థానిక జనాభాను బట్టి కేటాయింపు రిజర్వేషన్ల శాతంలో పెరుగుదల ఉండొచ్చు.

కమిటీ నిర్ణయమే ఫైనల్.. గ్రామ పంచాయితీలు ,పట్టణస్థానిక సంస్థల పరిధిలో ఇళ్ల కేటాయింపునకు సంభందించి జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి చైర్మన్‌గా, కలెక్టర్ కన్వీనర్‌గా ఎమ్మెల్యేలతో జిల్లాల వారిగా నియమించే కమిటీ లబ్దిదారుల ఎంపికలో కీలకం కానుంది. జిల్లా యూనిట్‌గా ఆయా వర్గాలకు ఇళ్ల కేటా యింపులో రిజర్వేషన్ అమలు చేస్తారు. జిల్లా కలెక్టర్ ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం.. గ్రామ వార్డు సభ నిర్వహించి ప్రాథమిక పరిశీలన పూర్తి చేయాలి. నిబంధనలు అనుసరించి అర్హత ఉన్న వారు జాబితా సిద్ధం చేయాలి. ప్రాథ మిక పరిశీలన అనంతరం రూపొందించిన అర్హులజాబితా తహసీల్దార్ కు పంపుతారు. తహసీల్దార్ సమగ్ర పరిశీలన జరిపి జాబితాను కలెక్టర్‌కు నివేదిస్తారు. అనంతరం కలెక్టర్ ఆదేశాలమేరకు తహసీల్దార్ మరోసారి గ్రామ సభ నిర్వహించి అర్హత ఉన్నవారిని లాటరీ పద్ధతిలో ఎంపిక చేస్తారు. ఎంపిక చేసిన లబ్దిదారుల జాబితాను జిల్లా స్థాయిలో కమిటీ అమోదం కోసం పం పుతారు. అనంతరం కలెక్టర్ ఇళ్ల కేటాయింపునకు సంబంధించిన ఉత్తర్వులను జారీ చేస్తారు.

శస్త్రచికిత్సతో మతి స్థిమితం కోల్పోయిన భర్త..

2కోట్ల ఆస్తి అమ్మేశాడని కోర్టుకెక్కిన భార్య

హైదరాబాద్, ఆగస్టు 12, ప్రభాతవార్త: భర్తకు శస్త్ర చికిత్స జరిగిన జ్ఞాపకశక్తి కోల్పోగా.. రూ.2కోట్ల ఆస్తిని ఓమహిళకు విక్రయించారని భార్య కోర్టును ఆశ్రయించడంతో భర్తపై కేసు నమోదు చేసిన సంఘటన బంజారాహిల్స్ పిఎస్ పరిదిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బంజారాహిల్స్ సౌభాగ్యకాలనీలో నివసించే ఐనాల వెంకట రాంప్రసాద్ కంప్యూటర్ ఇంజనీ రుగా పని చేసేవారు. ఆయనకు భార్య వాసవి, 15ఏళ్ల కుమార్తె ఉన్నారు. కొన్నేళ్ల క్రితం రాంప్రసాద్ తీవ్రమైన తలనొప్పితో నిమ్స్‌లో చేరారు. వైద్యులు పరీక్షించి ట్రానిటరీ వెంటిలేటర్ అసోసియేటెడ్ నియోనియాగా గుర్తించి శస్త్రచికిత్స చేశారు. ఇంటికి తిరిగి వచ్చిన తర్వాత జ్రాపకశక్తి కోల్పోయాడు. అప్పటికే ఆయన తల్లిదండ్రులు చనిపోయారు. ఉద్యోగం కోల్పోయారు. 2017లో ఇంటి నుంచి వెంటరాంప్రసాద్ అదృశ్యమయ్యారు. అప్పట్లో భార్య పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు వెదికి పట్టుకుని అప్పగించారు. ఆతర్వాత ఇంట్లోనే ఉంటున్నారు. అయితే ఇటీవల మదీనాగూడలోని బిహెచ్ఈఎల్ హెచ్ఐజీ ఫేజ్3లో ఉన్న తమ ఇంటిని ఆయన పద్మ అనే మహిళకు విక్రయించినట్లు భార్య గుర్తించింది. దాదాపు రెండు కోట్ల విలువైన ఈ ఆస్తి విక్రయానికి సంబంధించి భర్త ఖాతాలో ఎలాంటి డబ్బులు జమకాలేదని, దస్తావేజుల్లో రూ.50ల క్షలకు విక్రయించినట్లు తెలుసుకున్నారు. న్యాయం చేయాలంటూ కోర్టును ఆశ్రయించారు. కోర్టు ఆదేశాల మేరకు బంజారాహిల్స్ పోలీసులు వెంకట రాంప్రసాద్‌పై మెంటల్ హెల్త్ యాక్ట్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

శాస్త్రీయంగా తెలంగాణ చరిత్ర తెలియాల్సి ఉంది : వక్తలు

తార్నాక, ఆగస్టు 12 ప్రభాతవార్త: రాష్ట్రం ఏర్పడి 8 ఏండ్లు గడుస్తున్నా శాస్త్రీయంగా తెలంగాణ చరిత్ర తెలియకపోవడం ఆశ్చ ర్యాన్ని కల్గిసుందని పలువురు వక్తలు అభిప్రాయ పడ్డారు. ఓ.యూలోని సెంటర్ ఫర్ తెలంగాణ స్టడీస్ ఆద్వర్యంలో రైటింగ్ కాంప్రెహెన్సివ్ హిస్టరీ ఆఫ్ తెలంగాణ అనే అంశంపై రెండు రోజుల వర్క్‌షాప్ ముగిసింది. రాష్ట్ర ఉన్నత విద్యా మండలి సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమానికి సీటీఎస్ డైరెక్టర్ ప్రొ. ముసలయ్య అధ్యక్షత వహించారు. సీటీఎస్ అనుభంధ ప్రొ. చెన్న బసవయ్య, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రిసర్చ్ సెంటర్ అనుభంద ప్రొ.అడపా సత్యనారాయణ, సీనియర్ పాత్రికేయులు, ప్రభుత్వ అంతరాష్ట్ర సలహాదారులు టంకశాల అశోక్, పాటు పలువురు వక్తలు మాట్లాడారు. మన తెలంగాణ గురించి రాతియుగానికి ముందు ఏవిదంగా ఉండేది అనే విషయాలు,దానికి మూలాలను తెలుసుకునే ప్రయత్నాన్ని మొదలు పెట్టామన్నారు. మన చరిత్ర,సంస్కృతి, సాంప్రదాలపై లోతైన చర్చ జరిగి శాస్త్రీయంగా తెలంగాణ చరిత్ర గురించి పుస్తకరూపంలోకి తీసుకువచ్చేవిదంగా ప్రణాళికలను రూపొందిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రొ. కె.శ్రీనివాసులు, ప్రొ.సత్యదేవ్, డా. షిఫాలిజా, డా. జైకిషన్, డా. సత్యనారాయణ పాల్గొన్నారు.

టొలిచౌక్ ఇలాహి మసీదు వద్ద శుక్రవారం ప్రార్థనల అనంతరం ముస్లీంలు, స్థానికులు జాతీయ జెండాలతో ప్రదర్శన నిర్వహించిన దృశ్యం

మంత్రి తలసాని కుటుంబంతో మేయర్ గద్వాల్ విజయలక్ష్మీ, ఆజాదిక అమృత్ మహోత్సవ్ ర్యాలీలో పాల్గొన్న కస్తూర్బా కళాశాల ఎన్‌సీసీ విద్యార్థులు, బీజేపీ నేతలు నాయుడు ప్రకాష్, రజినిరెడ్డి, కొంతం దీపికలు, బజెపి నేతలకు రాఖీలు కడుతున్న మహిళా మోర్చా ప్రతినిధులు

మైనారిటీ నేత మహ్మద్ మహమూద్‌కు రాఖీ కడుతున్న గాంధీనగర్ కార్పొరేటర్ ఎ.పావనీ వినయ్‌కుమార్, సీఎం కేసీఆర్ ఫ్లెక్సీకి రాఖీ కడుతున్న మహిళలు, మున్సిపల్ అధికారులు, సిబ్బందితో మేయర్ కొలన్ నీలాగోపాల్‌రెడ్డి

మాజీ కార్పొరేటర్ పి.మమతసంతోష్‌గుప్తకు రాఖీ కట్టిన ఆడపడుచులు, భజరంగ్ సేనా సోషల్ మీడియా అధ్యక్షులు ఎన్.ఆర్.లక్ష్మన్‌రావుగుప్తకు రాఖీ కడుతున్న దృశ్యం, రాఖీపౌర్ణమి సందర్భంగా మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్‌రెడ్డి దంపతులకు రాఖీ కడుతున్న కాంటెస్టెడ్ కార్పొరేటర్ హజ్రాసుల్తానా

అన్నా చెల్లెళ్ల అనుబంధం.. అక్కా తమ్ముళ ఆత్మీయతకు ప్రతీక రాక్షక బంధన్

అన్నా, చెల్లెళ్ల అనుబంధానికి, భరోసాకు ప్రతీక రక్షాబంధన్ : మంత్రి తలసాని

కంటోన్మెంట్.. అన్నా, చెల్లెళ్ళ అనుబంధానికి, భరోసాకు రక్షాబంధన్ ప్రతీకగా నిలుస్తుందని రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమల అభివృద్ధి, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శుక్రవారం రక్షాబంధన్ సందర్భంగా మంత్రికి మారేడ్‌పల్లిలోని నివాసంలో మేయర్ గద్వాల్ విజయలక్ష్మీ తాను ప్రత్యేకంగా తయారు చేసిన ఇండిపెండెన్స్ రాఖీని కట్టారు. అనంతరం మంత్రి దంపతులకు స్వీట్స్ తినిపించారు. ఈ సందర్భంగా మేయర్ మంత్రి ఆశీస్సులు తీసుకున్నారు.

యువత త్యాగధనుల ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలి

దేశ స్వాతంత్ర్యం కోసం పోరాటం చేసిన త్యాగధనుల జీవితాలను స్ఫూర్తిగా తీసుకొని యువత ముందుకు సాగాలని కస్తూర్బా గాంధీ మహిళా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాజశ్రీ, బీజేపీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు గీతామూర్తి, బీజేపీ సీనియర్ నాయకుడు నాయుడు ప్రకాష్, మోండా డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపికలు తెలిపారు. ఆజాదిక అమృత్ మహోత్సవ్, రక్షాబంధన్‌ను పురస్కరించుకొని శుక్రవారం వెస్ట్ మారేడ్‌పల్లిలోని కస్తూర్బా గాంధీ కళాశాల ఎన్‌సీసీ విద్యార్థినుల నిర్వహించిన ఫ్రీడం రన్ కార్యాక్రమానికి వారు ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా జాతీయ పతాకాలను చేతబూని మారేడ్‌పల్లి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రాంతంలో ర్యాలీ జరిపి 75వ స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించి దేశ భక్తిని చాటారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు మెంబర్ జె. రామకృష్ణ, బీజేపీ సీనియర్ నాయకులు రజినిరెడ్డి, విజయరామరాజు, కొంతం నరేష్, విశాలిని, కళాశాల ఫిజికల్ డైరెక్టర్ డి. జయసుధ, మారేడ్‌పల్లి సీఐ సీహెచ్. నేతాజీ తదితరులు పాల్గొన్నారు.

మెల్కోటి పార్కులు సామూహికంగా రక్షాబంధన్

హైదరాబాద్.. రక్షాబంధన్ దినోత్సవ వేడుకలు శుక్రవారం హిమాయత్‌నగర్ డివిజన్‌లోని మెల్కోటి పార్కులో ఘనంగా రక్షాబంధన్ కార్యక్రమం జరిగింది. మహిళా మోర్చా డివిజన్ అధ్యక్షురాలు శారద ఆధ్వర్యంలో పద్మజా, పూజ, సుజాత, లక్ష్మి తదితరులు పాల్గొని బిజెపి నాయకులైన రామన్‌గౌడ్, పి.ప్రసాద్, నర్సింగ్‌ముదిరాజ్, చంద్రయ్య, మహేష్, నర్సింగ్‌గౌడ్, కేశబోయిన శ్రీధర్ తదితరులకు రాఖీలు కట్టారు. ఈ సందర్భంగా వారు మహిళలకు రక్షబంధన్ శుభాకాంక్షలు తెలియజేశారు. బిజెపి రాష్ట్ర నాయకుడు జి.రామన్‌గౌడ్ మాట్లాడుతూ తమ సోదరి మణులైన మహిళలు ఆరోగ్యంతో, సౌభాగ్యవంతులుగా నిండుమనసుతో కలకాలం జీవించాలని అశీస్సులు అందజేశారు. వారికి అండ గా తాము ఉంటామన్నారు. అన్ని రంగాలలో మహిళలు రాణించాలని సూచించారు. ఇదిలా ఉండగా లోక్‌దళ్ పార్టీ కార్యాలయంలో రక్షాబంధన్ కార్యక్రమం ఘనంగా జరిగింది. పలువురు మహిళా కార్యకర్తలు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పి.వెంకటరాజేశ్వర్‌రావుకు రాఖిలు కట్టి అశీస్సులు పొందారు.

గాంధీనగర్‌లో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు

చిక్కడపల్లి.. అన్నాచెల్లెళ్లు, అక్కా తమ్ముళ్ళ అనుబంధం రాఖీ పండుగ. సోదరుడు క్షేమంగాఉండి జీవితాంతం ఉండాలని కోరుకుంటూ సరిపోదు. గాంధీనగర్ డివిజన్ పరిధిలో శుక్రవారం బిజెపి మైనారిటీ మోర్చ రాష్ట్ర నాయకుడు ఎండి.మహమూద్ నివాసంలో రక్షాబంధన్ వేడుకలు ఘనంగా జరిగాయి. గాంధీనగర్ కార్పొరేటర్ ఎ.పావనీ వినయ్‌కుమార్ ఈ సందర్భంగా మహమూద్‌కు రాఖీ కట్టి మిఠాయిలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెవైఎం పూర్వ జిల్లా అధ్యక్షుడు ఎ.వినయ్‌కుమార్, బిజెపి మైనారిటీ నేత రెహ్మాత్ ఆలీ తదితరులు పాల్గొన్నారు. గాంధీనగర్ డివిజన్ పరిధుల్లో రక్షాబంధన్ వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా జరిగాయి.

మహిళలకు రాఖీ పండుగ శుభాకంక్షలు తెలిపిన ఎమ్మెల్యే

పేట్‌బషీరాబాద్.. 75వ భారత స్వాతంత్ర వజ్రోత్సవాల్లో భాగంగా శుక్రవారం రాఖీ పండుగను పురస్కరించుకొని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల డివిజన్ పరిధి దండమూడి ఎన్‌క్లేవ్‌లో ఎమ్మెల్యే కెపి వివేకానంద్‌కు మహిళలు రాఖీలు కట్టారు. అనంతరం సీఎం కేసీఆర్ ఫ్లెక్సీకి రాఖీలు కట్టి హరతులు ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి వివేకానంద్ మహిళలకు రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపి జాతీయ జెండాలను అందజేశారు.

నిజాంపేట్ మున్సిపల్ కార్యాలయంలో రాఖీ పండుగ

నిజాంపేట్.. శుక్రవారం రాఖీ పండుగను పురస్కరించుకొని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో మేయర్ కొలన్ నీలాగోపాల్ రెడ్డి రాఖీ పండుగను జరుపుకున్నారు. ఈ సందర్భంగా మేయర్ ఎన్ఎంసీ కమిషనర్ వంశీకృష్ణ, తెరాస నాయకుడు సుబ్బారావు, ఎన్ఎంసీ అధికారులకు రాఖీలు కట్టి మహిళలందరికి రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎంసీ మేనేజర్ చంద్రప్రకాష్, ఆర్ఓ మధుసూధన్‌రెడ్డి, వినోద్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పండుగకు ఎంతో ప్రత్యేకత

గన్‌ఫౌండ్రి.. ప్రపంచంలోనే ఈ పండుగకు ఎంతో ప్రత్యేకత విశిష్టత మాజీ కార్పొరేటర్ పి.మమత సంతోష్‌గుప్త ఉందన్నారు. అన్నాచెల్లెల బందాన్ని దాని పవిత్రతను తెలియజేస్తూ ఈ పండుగను ప్రతి సంవత్సరం శ్రావణ మాసం పౌర్ణమి రోజు జరుపు కొవడం గొప్ప విషయమన్నారు.ఇంటి ఆడపడుచు శక్తి స్వరూపణి,సాక్షాత్తూ మహాలక్ష్మి ప్రతిరూపం,అంతటిశక్తి గల సోదరి చేత రాఖీ కట్టించుకుంటే అరిష్టాలన్ని తొలగి దేవతలందరి అనుగ్రహం కలుగుతుందన్నారు.

అఫ్జల్‌గంజ్.. రాఖీపౌర్ణమి పండుగను పురస్కరించుకుని వివిధ పార్టీలకు చెందిన నాయకులు గోషామహాల్ నియోజకవర్గ ప్రజలకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. రక్షాబంధన్ ద్వారా అన్నా చెల్లెళ్ల అనుబంధాన్ని పెంపొందిస్తుందన్నారు. తెలంగాణ భజరంగ్ సేనా సోషల్ మీడియా అధ్యక్షులు ఎన్.ఆర్.లక్ష్మన్‌రావుగుప్తకు రాఖీ కట్టారు. ఈ కార్యక్రమంలో వాణిశ్రీ,కిరణ్,అనురాధ, సమత్ర, నీలేష్ కలిసి ఇంటిపై జాతీయ జెండాను ఎగరువేశారు.

అన్నాచెల్లెళ్ల అనుబంధం ఎప్పటికి ఉంటుంది

యూసుఫ్‌గూడ.. అన్నా చెల్లెళ్ళ అనుబందానికి ప్రతీకగా రక్షా బందన్ నిర్వహించుకోవడం ఆనవాయితీగా వస్తుందని దీని వలన అన్నాచెల్లెళ్ళ అనుబంధం ఎప్పటికి ఉంటుందని మాజీ శాసన సభ్యులు పి విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా బోరబండ కాంటెస్టెడ్ కార్పోరేటర్ హజ్రా సుల్తానా మాజీ శాసన సభ్యులు పి విష్ణువర్ధన్‌రెడ్డి ఆయన సతీమణి శృతిరెడ్డిలకు రాఖీలు కట్టారు.

కేసీఆర్ చిత్రపటానికి రాఖీలు కట్టిన మహిళలు

అంబర్‌పేట్.. అంబర్‌పేట్ నియోజకవర్గంలో శుక్రవారం రాఖీ వేడుకలు ఇంటింటా ఘనంగా జరిగాయి. ఇంటింటా ఆడపడుచులు తమ సోదరులకు, వివిధ పార్టీల మహిళా నాయకురాళ్ళు, మహిళా కార్యకర్తలు సోదర సమానులైన స్థానిక రాజకీయ నాయకులకు, ప్రముఖులకు రాఖీలు కట్టి ఆశీర్వాదాలు తీసుకున్నారు. అంబర్‌పేట్ డివిజన్ టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఎం.సిద్ధార్థ ముదిరాజ్ ఆధ్వర్యంలో చిత్రపటానికి బాపూనగర్‌కు చెందినన మహిళలు సీఎం చిత్ర పటానికి రాఖీలు కట్టి వేడుకలు సంబరంగా జరుపుకున్నారు. ఈకార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, కార్పొరేటర్ విజయ్‌కుమార్‌గౌడ్‌లు అతిథులుగా మహిళలను ఆశీర్వదించారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ మహిళా నాయకురాళ్లు, మైనారిటీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గండిపేట్ మండలంలో ఘనంగా "రాఖీ" వేడుకలు

నార్సింగి.. గండిపేట్ మండలంలోని అన్ని ప్రాంతాలలో శుక్రవారం "రాఖీ" వేడుకలు ఘనంగా జరిగింది. బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ పరిధిలోని బైరాగిగూడ, గంధంగూడ, హైదర్షాకోట్, పీరంచెరువు, బండ్లగూడ, కిస్మత్‌పూర్, హిమాయత్ సాగర్ గ్రామాలలో అలాగే నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని నార్సింగి, కోకాపేట్, మంచిరేవుల, గండిపేట్, ఖానాపూర్, వట్టినాగులపల్లి గ్రామాలు మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని మణికొండ, పుప్పాలగూడ, నెక్‌నాంపూర్ గ్రామాలలోని ప్రజలు, ప్రజా ప్రతినిధులంతా రాఖీ వేడుకలను కన్నుల పండువగా జరుపుకున్నారు. అక్కా, తమ్ముళ్లు తమ సోదరుల ఇళ్లకు వచ్చి నీవు నాకు రక్షా... నేను నీకు రక్షా...మనమిద్దరం ఈ దేశానికి రక్షా అంటూ రాఖీలు కట్టారు. సోదరులు తమ తోబుట్టువులకు చీరలు పెట్టి దీవించారు. బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ కార్యాలయం వద్ద మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్, కమీషనర్ వేణుగోపాల్‌రెడ్డిలకు మహిళా కార్మికురాళ్లు రాఖీలు కట్టారు. అలాగే నార్సింగి మున్సిపల్ చైర్ పర్సన్ దారుగుపల్లి రేఖ యాదగిరి మాజీ ఎంపిటిసి గొల్ల నాగేష్ యాదవ్‌కు రాఖీ కట్టింది. మణికొండ మున్సిపాలిటీలో చైర్మన్ నరేందర్ ముదిరాజ్, వైస్ ఛైర్మన్ నరేందర్‌రెడ్డి, ఫ్లోర్ లీడర్ కొండకళ్ల రామకృష్ణారెడ్డిలు రాఖీ వేడుకల్లో పాల్గొన్నారు. పలు వసతి గృహాలలో విద్యార్థులకు రాఖీల పండగను ఘనంగా జరుపుకున్నారు.

కేసీఆర్ చిత్రపటానికి రాఖీలు కడుతున్న మహిళలు

బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ కార్యాలయం వద్ద మేయర్‌కు "రాఖీ"లు కడుతున్న మహిళా కార్మికులు

అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్‌కు రాఖీ కడుతున్న గోల్కొండ కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్‌గౌడ్

కూకట్‌పల్లిలో ఘనంగా రక్షా బంధన్ వేడుకలు

వివేకానందనగర్‌కాలనీ.. అన్నాచెల్లెళ్ళ అనురాగానికి ప్రతీకగా నిలిచే రక్షాబంధన్ వేడుకలను శుక్రవారం కూకట్‌పల్లి నియోజకవర్గం ప్రజలు ఆనంద ఉత్సవాల మధ్య జరుపుకున్నారు. రాఖి పౌర్ణమి సందర్భంగా కూకట్‌పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు నియోజకవర్గానికి చెందిన పలువురు మహిళలు కార్యాలయానికి వచ్చి రాఖీ కట్టి రాఖి శుభాకాంక్షలు తెలియజేశారు. శేరిలింగంపల్లి శాసనసభ్యులు అరికెపూడి గాంధీకి ఆయా డివిజన్లకు చెందిన మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి రాఖీ కట్టారు. అలాగే కూకట్‌పల్లికు చెందిన సీనియర్ నాయకులు తిరుమల తిరుపతి దేవస్థానం అడ్వైజరీ కమిటీ వైస్‌చైర్మన్ వడ్డేపల్లి రాజేశ్వర రావుకు పలువురు మహిళలు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. కూకట్‌పల్లికి చెందిన బిజెపి నాయకులు మాధవరం కాంతారావు, పన్నాల హరీష్‌రెడ్డిలకు కార్పోరేటర్లు మందాడి శ్రీనివాస్‌రావు, జూపల్లి సత్యనారాయణ, దొడ్ల వెంకటేష్‌గౌడ్, మాజీ కార్పోరేటర్ మాధవరం రంగారావు, కూకట్‌పల్లి నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల పద్మారావు, సత్యంశ్రీరంగం, గొట్టిముక్కల వెంగళ రావులకు, బిజెపి నాయకులు డాక్టర్ నరేష్, ఎల్.నరేందర్‌రెడ్డి, అల్లూరి రామారాజులకు మహిళలు రాఖీ కట్టారు.

ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి రాఖీలు కట్టిన నేతలు

కంటోన్మెంట్.. రాఖీ పౌర్ణమి సందర్భంగా కార్ఖానాలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి కంటోన్మెంట్ ఎమ్మెల్యే జి. సాయన్న కుమార్తె, మాజీ కార్పొరేటర్ లాస్య నందిత రాఖీలు కట్టారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్‌రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ టీఎన్. శ్రీనివాస్, ముప్పిడి మధుకర్, కిరణ్, పెంట శ్రీహరి, భాస్కర్‌ముదిరాజ్, శేఖర్‌ముదిరాజ్,పింజర్ల మురళి యాదవ్, దేవలపల్లి శ్రీనివాస్, మహంకాళి శర్విన్, నర్సింగ్, పరశురామ్, ఉమాశంకర్, జోడి బ్రదర్స్, ఈశ్వర్, అక్కోళ్ల విజయ్‌లక్ష్మీ, ఝాన్సీలు పాల్గొన్నారు.

లక్ష్మీగణపతి దేవాలయంలో నవరాత్రోత్సవాలు

చిక్కడపల్లి, ఆగస్టు 12 ప్రభాతవార్త: జంటనగరాలలోని ప్రసిద్ధి గల మహిమాన్విత క్షేత్రం ఆర్టిసిక్రాస్‌రోడ్స్‌లోని పవిత్రమైన శ్రీ లక్ష్మీగణపతి దేవాలయం నవరాత్రోత్సవాలకు ముస్తాబవుతోంది. 31 నుంచి సెప్టెంబరు 10వ తేదీ వరకు ఆర్టిసిక్రాస్‌రోడ్స్ శ్రీ లక్ష్మీగణపతి దేవాలయంలో నవరాత్రోత్సవాలను అంగరంగ వైభవోపేతంగా నిర్వహించబోతున్నట్లు ఆలయం ఈఓ పి.లక్ష్మారెడ్డి వివరించారు. ప్రతి రోజు ఉదయం సుప్రభాతము, బిందెతీర్థం, మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, లక్ష్మీగణపతి మూలమంత్ర హవనం, సాయంత్రం లక్ష్మీగణపతి మహిళా భక్త సమానం, ఆధ్వర్యంలో లలిత-విష్ణు సహస్రనామ కార్యక్రమాలుంటాయన్నారు. 30న విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవాచనము, 31న వినాయక చవితి సందర్భంగా స్వామివారికి నవరాత్రి దీక్ష, అభిషేకం, సర్వాభరణములతో అలంకరణలుంటాయన్నారు. సాయంత్రం శమంతకోపాఖ్యానం పురాణ ప్రవచణాలుంటాయన్నారు. ఆగస్టు 1న 'ఉండ్రాళ్ళపూజ', 2న భస్మార్చన, 3న అన్నపూజ, 4న నానావిధ ఫల పంచామృత అభిషేకం, వివిధ పుష్పార్చన, 5న బిల్వార్చన, 6న మహాలింగార్చన, 7న సకల సుగంధ ద్రవ్యపూజ, 8న వివిధ పుష్పార్చన, సాయంత్రం ఎదురుకోళ్ళు, 9న అనంతపద్మనాభస్వామి వ్రత మహోత్సవం, ఉమామహేశ్వరస్వామివారి కళ్యాణం ఉంటుందన్నారు.

తెలంగాణ ఫుడ్స్ కార్పొరేషన్‌ను అన్నిరంగాల్లో అభివృద్ధి: చైర్మన్ రాజీవ్ సాగర్

చిక్కడపల్లి ఆగస్టు 12 ప్రభాతవార్త: టిఆర్ఎస్ పార్టీలో అంకితభావంతో పనిచేస్తేనే తప్పక గుర్తింపు ఉంటుందని టిఆర్ఎస్ రాష్ట్ర నేత, తెలంగాణ ఫుడ్స్ యూనియన్(హెచ్ఎంఎస్) అధ్యక్షుడు వి.శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గురువారం తెలంగాణ ఫుడ్ కార్పొరేషన్‌గా ఇటీవలే బాధ్యతలను స్వీకరించిన ఎం.రాజీవ్‌సాగర్‌ను కలిసి ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఫుడ్స్ యూనియన్(హెచ్ఎంఎస్) ప్రధాన కార్యదర్శి జె.అశోక్, వర్కింగ్ ప్రెసిడెంట్‌లు ఎ.యాదయ్య, పి.శ్రీశైలం, సభ్యులు అమృత రావు, శ్రీనివాస్, దర్శన్, నామేశ్, జె.శ్రీశైలం, విఎస్టీ వర్కర్స్ యూనియన్‌ప్రధాన కార్యదర్శి అశోక్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా యూనియన్ సంక్షేమంతో పాటు ఇతర సమస్యలపై చైర్మన్‌తో చర్చించగా సానుకూలంగా స్పందించిన చైర్మన్ పరిష్కరించడానికి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

26,27,28 తేదీల్లో బెంగళూరులో అగ్రిటెక్ ప్రదర్శన

హైదరాబాద్, ఆగస్టు 12,ప్రభాతవార్త: వ్యవసాయ రంగంలో కొత్త విధానాలు, అభివృద్ధి చెందుతున్న సాంకేతికతను ఉపయోగించుకుని దేశాన్ని ఆహారఘనిగా మార్చేందుకు అవసరమైన పలు అంశాలపై చర్చించేందుకు ఈనెల 26,27,28 తేదీల్లో బెంగళూరులోపి బిఐఈసిలో అగ్రిటెక్ ఇండియా 2022 ఎక్స్‌పోను నిర్వహిస్తున్నట్లు ఎక్స్‌ఫో చీఫ్ కోఆర్డినేటర్ ఎస్.జాఫర్ నఖ్వీ తెలిపారు. ఈమేరకు శుక్రవారం నగరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. ఈప్రదర్శనలో ఆమార ఉత్పత్తులు, ఫుడ్ రిటైలింగ్, ప్రాసెసింగ్, ప్యాకేజింగ్, స్టోరేజీ, పేర్ హౌజింగ్ టెక్నాలజీ, వంటి అద్భుతమైన ప్రదర్శన ఉంటుందన్నారు. వ్యాపార ఉత్పత్తిశ్రేణి, సాంకేతిక ఆవిష్కరణలను రైతుల కోసం ప్రదర్శించడానికి ఇది ఒక ఆదర్శ వేదిక అవుతుందని పేర్కొన్నారు.

ఉజ్జయినీ మహాకాళి ఆలయంలో కూచిపూడి నృత్యం

బేగంపేట ఆగస్టు 12,ప్రభాతవార్త : స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకలలో భాగంగా నగరం ముస్తాబైంది. ఇందులో భాగంగా నగరంలో వివిధ రకాలైన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా సికింద్రాబాద్ శ్రీఉజ్జయినీ మహాకాళీ అమ్మ వారి ఆలయంలో వజ్రోత్సవాలలో భాగంగా శోభానాయుడు శిష్యబృందం అయిన కుమారి షర్మిల,అలేఖ్యలు కూచిపూడి నృత్యంతో అలంరించారు.ఈ సందర్భంగా ఆలయంలో ముందస్తు ఏర్పాట్లు చేసారు.ఆలయానికి విచ్చేసిన భక్తులు నృత్య ప్రదర్శనను ఆసక్తిగా తిలకించారు.

జాతీయ పతాకాన్ని ప్రదర్శించిన బేగంపేట యూత్

బేగంపేట ఆగస్టు 12,ప్రభాతవార్త : స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకలలో భాగంగా ప్రతి ఒక్కరూ జాతీయ జెండాను వారి ఇళ్లపైన ప్రదర్శించాలని ప్రభుత్వం నిర్ణయించడంతో పాటు జాతీయ జెండాలను అందజేసింది.ఇందులో భాగంగా శుక్రవారం బేగంపేట ఓల్డ్‌కస్టమ్స్ బస్తీలోని మజీద్ ఈ కరీం వద్ద ప్రార్థనలలో పాల్గొన్న ముస్లీం మైనార్టీ యువకులు (బేగంపేట యూత్) ప్రార్థనల అనంతరం మజీద్ ముందు జాతీయ జెండాలను ప్రదర్శించారు.ఈ సందర్భంగా మైనార్టీ నాయకులు సలీంఖాన్ మాట్లాడుతూ భారత దేశం సర్వమతాల సమ్మేళణమని,అని అన్నారు.

వీఎన్ఆర్‌వీజేఐఈటీలో ముగిసిన సాంకేతిక సదస్సు

నిజాంపేట్, ఆగష్టు 12 ప్రభాతవార్త : వీఎన్ఆర్‌వీజేఐఈటీ కళాశాలలో నిర్వహించిన అడ్వాన్సెస్ ఇన్ కంప్యూటర్ ఇంజనీరింగ్ అండ్ కమ్యూనికేషన్ సిస్టమ్స్(ఐసీఏసీఈసీఎస్2022) సాంకేతిక సదస్సు శక్రవారంతో ముగిసింది. ఇ-కాన్ఫరెన్స్ జరిగిన ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా ఐఐటీ గుహవాటీ సీఎస్ఈ విభాగాధిపతి ఆచార్య డా. ఎస్.వీ రావు, గ్రేలాజిక్ టెక్నాలజీస్ భాగస్వామి సంచాలకులు భాను ప్రకాష్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆచార్య డా.ఎస్.వీ రావు మాట్లాడుతూ సైన్స్ రంగంలో రానున్న సవాళ్ళను, అవకాశాలను అందిపుచ్చుకొని ఇబ్బందులను అధిగమిస్తూ పరిశోధకులు ముందుకు సాగాలన్నారు. అనంతరం భాను ప్రకాష్ మాట్లాడుతూ వాణిజ్య, సాంకేతిక రంగాల్లో భవిష్యత్తు అంకుర సంస్థలదేనని, సాంకేతిక రంగ ఆర్థిక వ్యవస్థలను ముందుకు తీసుకువెళ్ళడంలో కీలకపాత్ర పోషిస్తుందన్నారు. ఈ రెండు రోజుల సదస్సు ఎంతో విజ్ఞానదాయకంగా నిర్వహించిన వీఎన్ఆర్‌వీజేఐఈటీ కళాశాల యాజమాన్యాన్ని, సదస్సు నిర్వాహకులను అభినందించారు. వివిధ దేశాల నుంచి సమర్పించిన పరిశోధక పత్రాలలో 57 పరిశోధక పత్రాలు మాత్రమే ప్రచురణకు అర్హత సాధించాయి. ఈ ముగింపు కార్యక్రంలో అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత విషయంలో ప్రత్యేక చర్యలు : ప్రభుత్వవిప్ గాంధీ

ఆటోలను ప్రారంభిస్తున్న ప్రభుత్వవిప్ గాంధీ, కార్పొరేటర్లు

వివేకానందనగర్‌కాలనీ, ఆగస్టు 12, ప్రభాతవార్త : వివేకానందనగర్, ఆల్విన్‌కాలనీ, హైదర్‌నగర్ డివిజన్ల పరిధిలో పారిశుద్ధ్య నిర్వహణలో భాగంగా వినియోగించే ట్రాక్టర్లను కార్పొరేటర్లు మాధవరం రోజాదేవిరాంగారావు, దొడ్ల వెంకటేష్‌గౌడ్, ఉప్పలపాటి శ్రీకాంత్‌లతో కలిసి ప్రభుత్వవిప్ అరికెపూడి గాంధీ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుద్ధ్య నిర్వహణలో భాగంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజిలో వెలికి తీసిన వ్యర్థాలను, నాలాలలో వెలికితీసిన చెత్త, చెదారాన్ని, వ్యర్థాలను తరలించడానికి ఈ ట్రాక్టర్లు ఎంతగానో తోడ్పడతాయని పేర్కొన్నారు. ఈ వాహనాల ద్వారా కాలనీలను పరిశుభ్రంగా ఉంచాలని, ఈ వాహనాలను సద్వినియోగం చేసుకుంటూ ఎప్పటికప్పుడు వ్యర్థాలను తరలిస్తూ కాలనీలను స్వచ్ఛ కాలనీలుగా తీర్చిదిద్దుతామని అన్నారు. ప్రజలకు ప్రశాంత వాతవరణం కల్పించడమే ధ్యేయంగా ముందుకు వెళ్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిఇ ఆనంద్, మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, తెరాస నాయకులు నాయినేని చంద్రకాంత్‌రావు, ఇబ్రహీం, మెజేష్, కవిత, కుమారి తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

చార్మినార్,ఆగష్టు 12 ప్రభాతవార్త : విద్యుత్ మరమ్మతులు కారణంగా ఈ నెల 13వ తేదీ శనివారం ఉదయం 10 నుంచి 12 గంటలు వరకు అన్సారీరోడ్డు,దానమ్మ గుడిసెలు,ఓవైసీ హిల్స్,11 నుంచి 1 గంట వరకు సుల్తాన్‌షాహి,మేదర్‌వాడి,గౌలిపుర,12 నుంచి 2 గంటలు వరకు ముస్తాఫానగర్,గుల్జార్‌నగర్,షేక్‌కీ మసీదు,2 నుంచి 4 వరకు సుల్తాన్ షాహి,తలాబ్‌కట్ట,నషామన్‌నగర్,3 నుంచి 5 గంటలు వరకు ముస్తాఫానగర్,అచ్చిరెడ్డి నగర్,ఓవైసీ హిల్స్, మహ్మదీయ కాలనీ తదితర ప్రాంతాలలో విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లు ఫలక్‌నుమా సిబిడి ఎడిఇ మధుసూధన్‌రెడ్డి తెలిపారు.

రైలు ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతి

నాంపల్లి, ఆగస్టు 12 ప్రభాతవార్త : నాంపల్లి (హైదరాబాద్) జీఆర్‌పి పరిధిలోని హైటెక్‌సిటీ బోరబండ రైల్వేస్టేషన్ మధ్య రైలు ఢీకొని వ్యక్తి మృతి చెందిన దుర్ఘటన చోటుచేసుకుంది. నాంపల్లి జీఆర్‌పి హెడ్‌కానిస్టేబుల్ ఎ.శ్రీను తెలిపిన వివరాలలోకి వెళితే... జీఆర్‌పి హైదరాబాద్ పరిధిలోని హైటెక్‌సిటీ బోరబండ రైల్వేస్టేషన్ల మధ్య కిలోమీటర్లు నంబరు 171/30-32 వద్ద వేగంగా వస్తున్న గుర్తుతెలియని రైలును గమనించక పట్టాలు దాటుతూ ప్రమాదవశాత్తు రైలుకిందపడి తీవ్రగాయలతో అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడి వయస్సు 40-45 సంవత్సరాలు. ఎత్తు 5.6 అడుగులు. కోలముఖం. మృతుడు తెల్లచారల లేతగులాబిరంగు ఫుల్‌షర్టు, చాక్లెట్‌రంగు ప్యాంటు, నీలంరంగు డ్రాయర్, ఎడమచేతికి గడియారం ధరించి ఉన్నాడు.

చలనచిత్రసీమలో విలక్షణమైన నటుడు రావుగోపాలరావు

పద్మశ్రీ కోట శ్రీనివాసరావుకు రావు గోపాలరావు స్మారక పురస్కారం ప్రదానం చేస్తున్న మాజీ కేంద్ర మంత్రి వేణు గోపాలచారి, చిత్రంలో సినీనటులు తనికెళ్ళ భరణి, రావు రమేశ్

చిక్కడపల్లి, ఆగస్టు 12 ప్రభాతవార్త: కిన్నెర ఆర్ట్ థియేటర్స్ ఆధ్వర్యంలో సుప్రసిద్ధ సినీ నటులు, నట విరాట్ రావుగోపాలరావు నాటకోత్సవాలలో భాగంగా ప్రముఖ సినీ నటులు పద్మశ్రీ కోట శ్రీనివాసరావుకు రావు గోపాలరావు స్మారక పురస్కారం ప్రదానోత్సవ కార్యక్రమం ప్రముఖ సినీ నటులు తనికెళ్ళ భరణి అధ్యక్షతన జరిగింది. పురస్కారాన్ని మాజీ కేంద్ర మంత్రి, ఢిల్లీలో తెలంగాణ ప్రభుత్వ ప్రతినిధి డాక్టర్ సముద్రాల వేణుగోపాలచారి ప్రదానం చేసిన అనంతరం డాక్టర్ వేణుగోపాలచారి మాట్లాడుతూ తన గంభీరమైన డైలాగులతో తనకు తానే సాటి అనిపించుకున్న గొప్ప నటులు రావుగోపాలరావు అని అన్నారు. ప్రముఖ సినీనటులు రావు రమేశ్, ప్రముఖ కవి, విమర్శకులు రమణ వెలమకన్ని, శివనాగేశ్వరరావు, శ్రీ డెవలప్పర్స్ అధినేత భోగరాజు మూర్తి, నిర్వాహక సంస్థ స్థాపక కార్యదర్శి మద్దాళి రఘురామ్, మద్దాళి ఉషాగాయత్రి, సుబ్బారావు, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిరిమువ్వ కల్చరల్ వారి 'థింక్' నాటిక అద్భుతంగా సాగింది, మంచి సందేశాత్మకంగా ప్రదర్శించిన ఈ నాటకాన్ని రచన, దర్శకత్వం మంజునాథ్ వ్యవహరించారు. అనంతరం 'అమృతగరళం' నాటకం ఎంతో అద్భుతంగా సాగింది. నాటకంలో పాత్రధారులు ఎంతో అద్భుతంగా కళ్ళకుకట్టినట్లు నిర్వహించి అందరి నుంచి ప్రశంసలు అందుకున్నారు.

14న శిల్పకళావేదికలో వన్ వరల్డ్ ఫ్యూజన్ సంగీత కార్యక్రమం

కార్యక్రమ పోస్టర్ ఆవిష్కరిస్తున్న అభిజిత్‌భట్టాచార్య, సౌమిత్ర పహారి, కెకె కుంద్రా తదితరులు

హైదరాబాద్, ఆగస్టు 12,ప్రభాతవార్త: దేశమంతా 75వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఆజాదీకా అమృత్ మహోత్సవంతో నిర్వహిస్తున్న సందర్భంలో సంగీతాంజలి ఫౌండేషన్ తెలంగాణ ప్రభుత్వ సహకారంతో ఈనెల 14న మాదాపూర్ శిల్పకళా వేదికలో "వన్ వరల్డ్ ఫ్యూజన్ "పేరుతో ప్రత్యేక సంగీత కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఫౌండేషన్ చైర్మన్ అభిజిత్ భట్టాచార్య తెలిపారు. ఈమేరకు శుక్రవారం సోమాజిగూడలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కార్యక్రమపోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో చారిత్రాత్మక ప్రాధాన్యత కలిగి భారతీయ సంగీతం, కళలలకు ప్రాచుర్యం కల్పించాలనే ఉద్దేశ్యంతో తాము ఈకార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రతిసంవత్సరం నిర్వహిస్తున్నామన్నారు. ఈసంగీత విభావరిలో ప్రముఖ బాలీవుడ్ ప్లేబ్యాక్ సింగర్ జస్పిందర్ నరూలతోపాటు శాక్సాఫోన్‌పై అమెరికాకు చెందిన మార్కు ఎడ్వర్డ్స్, బాస్ గిటారుపై ప్రముఖ రాక్‌సింగర్ కుమారి మోహిని, కీబోర్డుపై స్టీఫెన్, డెవస్సీ, గిటారుపై ప్రముఖ బాలీవుడ్ కళాకారులు సుజయ్‌డే, తబలాపై నవాజ్ ఉస్తాద్ షాదాబ్ షకూరి, డ్రమ్స్‌పై మంజునాథ్, వయోలిన్‌పై రవికుమార్ పాల్గొంటారని తెలిపారు. ఈకార్యక్రమాన్ని ప్రత్యేకంగా ఆటిజం వ్యాధులతో బాధపడే చిన్నారుల కోసం పనిచేసే ఆశ్రమాలకు సహాయార్థం నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో సౌమిత్ర పహారి, ఆటిజం ఆశ్రమ నిర్వాహకులు డా.కెకె కుంద్రా తదితరులు పాల్గొన్నారు.

జాతీయ పతాకం ఎగురవేసి ఐక్యతను చాటాలి

వైస్ చాన్స్‌లర్ ప్రొ. రవీందర్ యాదవ్

ఇంజనీరింగ్ కలాశాల వద్ద జెండా ఊపి ఫ్రీడం వాక్‌ను ప్రారంభిస్తున్న విసి ప్రొ. రవీందర్ యాదవ్

తార్నాక, ఆగస్టు 12 ప్రభాతవార్త: జాతీయ పతాకం ఎగురవేసి ఐక్యతను చాటాలని ఓ.యూ వైస్ చాన్స్‌లర్ ప్రొ. రవీందర్ యాదవ్ పేర్కొన్నారు. ఆజాదీకా అమృత్ మహోత్సవాల్లో భాగంగా ఓ.యూ ఆధ్వర్యంలో వజ్రోత్సవాలను పురస్కరించుకొని శుక్రవారం ఫ్రీడం వాక్ నిర్వహించారు. యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాల నుంచి ప్రారంభమైన వాక్‌ను వైస్ చాన్స్‌లర్ ప్రొ. రవీందర్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వైస్ చాన్స్‌లర్ రవీందర్ యాదవ్ మాట్లాడుతూ వజ్రోత్సవాల్లో అందరు పాల్గొని స్వాతంత్ర్య స్ఫూర్తిని చాటడం గర్వకారణం అన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొ. పి. లక్ష్మినారాయణ, ఇంజనీరింగ్ కళా శాల ప్రిన్సిపల్ ప్రొ.శ్రీరాం వెంకటేష్, ప్రొ. గడ్డం మల్లేషం,ప్రొ. మంగు నాయక్, ప్రొ.సత్యనారాయణతో పాటు ప్రిన్సిపల్స్, డీన్స్, ఫ్యాకల్టీలు, టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్, రిసర్చ్ స్కాలర్స్,విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

స్వాతంత్ర్య సమరయోధులను ఆదర్శంగా తీసుకోవాలి

హోంశాఖ మంత్రి మహమూద్ అలీ

జాతీయ జెండాలు పంపిణీ చేస్తున్న రాష్ట్ర హోంశాఖ మంత్రి మహమూద్ అలీ,చిత్రంలో తెలంగాణ బెంగాలీ సమితి అధ్యక్షులు దీపాంకర్ పాల్ తదితరులు

చార్మినార్, ఆగష్టు 12 ప్రభాతవార్త : దేశ స్వాతంత్ర్యం కోసం పోరాటం జరిపిన స్వాతంత్ర్య సమరయోధులను ప్రతీ ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని రాష్ట్ర హోంశాఖ మంత్రి మహమూద్ అలీ అన్నారు.తెలంగాణ బెంగాలీ సమితి అధ్యక్షులు దీపాంకర్ పాల్‌తో పాటు సమితికి చెందిన ప్రతినిధులకు హోంశాఖ మంత్రి మహమూద్ అలీ జాతీయ జెండాలను టపంపిణీ చేశారు.ఈ సందర్భంగా హోంశాఖ మంత్రి మహమూద్ అలీ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం స్వాతంత్ర్య సమర యోధులు చేసిన త్యాగాలను ఎప్పుడు మరువ లేమని తెలిపారు.తెలంగాణ బెంగాలీ సమితి అధ్యక్షులు దీపాంకర్ పాల్ మాట్లాడుతూ తెలంగాణ బెంగాలీ సమితి ఆధ్వర్యంలో పాతబస్తీలో తిరంగా ర్యాలీని నిర్వహించనున్నామని తెలిపారు.సమితి ప్రతినిధులు మంజిరా,మానస,సునీల్ అగర్వాల్‌తో పాటు పలువురు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

పోస్టల్‌ను ప్రైవేటీకరణ మానుకోవాలి: వి.ఎస్.బోస్

సైఫాబాద్, ఆగస్టు 12 ప్రభాతవార్త: కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ నీతిమాలిన చర్యలకు వ్యతిరేకంగా పోస్టల్ సంస్థను కాపాడుకోవడానికి ఉద్యోగులు దేశవ్యాప్తంగా చేపట్టిన ఒక రోజు సమ్మెను విజయవంతం చేసినందుకు ఎఐటియుసి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.ఎస్.బోస్ అభినందనలు తెలియజేశారు. పోరాడితే పోయేది ఏమిలేదు మూర్ఖుల పాలన తప్ప అనేక నమ్మకంతో ప్రైవేటికరణకు వ్యతిరేకంగా పోరాటాలే పరిష్కారమార్గమని పోరాటం చేస్తున్న ఉద్యోగులను, నాయకులను ఆయన ప్రసంసించారు. కేంద్రం ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేయడానికి అనేక మార్గాలను అవలంభిస్తున్నదని మండిపడ్డారు. ఇందులో భాగంగా ప్రైవేటు వారికి నేరుగా అప్పచెప్పడం, ప్రైవేటు వారిని భాగస్వామ్యం చేసి యాజమాన్య బాధ్యతలు అప్పగించడం, ప్రజలను మోసం చేయడానికి ప్రైవేటికరణ కాకుండా తాత్కాలికంగా కార్పోరేటికరణ చేయడం, ప్రభుత్వ రంగ సంస్థలకు ఉన్న ఆర్థిక నిల్వలను స్వాదీనం చేసుకోవడం ప్రభుత్వ రంగ సంస్థల ఆస్తులను అమ్మడం, అన్ని విషయాలలో అగ్రతాంబులాలు ఇచ్చి ప్రభుత్వ రంగ సంస్థలను నిరాశపరచడం లాంటి నీతిమాలిన చర్యలకు పాల్పడుతున్నదని ఆయన ధ్వజమెత్తారు. ప్రస్తుతం పోస్టల్‌ను ప్రైవేటికరణ చేయడానికి కేంద్రం కుట్ర పన్నుతున్నదని గ్రామాలలో పోస్టల్‌లో ఉన్న సౌకర్యాలను గ్రామీణ బ్యాంకులుగా మార్చి ఉపయోగించుకుంటామని ప్రకటించిన మాటలను కేం ద్రం గాలికి వదిలివేసిందన్నారు. పోస్టల్‌లో భాగమైన గ్రామీణ, డాక్ సేవకులను 3 లక్షల మందిని కాంట్రాక్ట్ కార్మికులుగా మార్చడాన్ని పోస్టల్ ఉద్యోగులు, కార్మికులు వ్యతిరేకిస్తున్నారని చెప్పారు. గ్రామీణ డాక్ సేవకుల పనులను ప్రైవేటు వారికి అప్పజెప్పడాన్ని తక్షణమే కేంద్రం విరమించుకోవాలని వి.ఎస్.బోస్ డిమాండ్ చేశారు.

వచన కవిత్వానికి పెద్దపీట వేసిన గొప్ప సాహితీవేత్త రావిశాస్త్రి

ఆచార్య కొలకలూరి ఇనాక్

చిక్కడపల్లి, ఆగస్టు 12 ప్రభాతవార్త: ప్రఖ్యాత సాహితీవేత్త రావిశాస్త్రి కమ్యునిస్టు భావాలున్నా ఆయన సాహిత్యం కమ్యునిజం చుట్టూ కాకుండా న్యాయవ్యస్థ పీడన లొసుగులు గురించిన అంశాలే ప్రధానమని శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం పూర్వ వైస్‌చాన్స్‌లర్ ఆచార్య కొలకలూరి ఇనాక్ అన్నారు. శుక్రవారం రాత్రి చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని కళాసుబ్బారావు కళావేదికలో విమలసాహితీ సమితి, శ్రీ త్యాగరాయ గానసభ సంయుక్త ఆధ్వర్యంలో ప్రఖ్యాత రచయిత రావిశాస్త్రి శతజయంతి ఉత్సవ సభ, 75వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా 'కవిసమ్మేళనం' కార్యక్రమం నిర్వాహక సంస్థ అధినేత, ప్రముఖ కవి జెల్లి విద్యాధరరావు ఆధ్వర్యంలో జరిగింది. ప్రముఖ సాహితీవేత్త, విమర్శకులు రమణ వెలమకన్ని అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆచార్య కొలకలూరి ఇనాక్ మాట్లాడుతూ స్త్రీ, దళిత, బహుజన అల్పసంఖ్యాక వర్గాల సాహిత్యంగా విభజన ఉన్న సందర్భంలో రావిశాస్త్రి సాహిత ం దగాపడిన ధీనుల బలహీనుల పక్షపాత సాహిత్యమన్నారు.

పలు కేసుల్లో నిందితులకు జైలు శిక్ష

తార్నాక, ఆగస్టు 12 ప్రభాతవార్త: మద్యం సేవించి కత్తి ఇతర మారణాయుదాలతో రోడ్డుపై ప్రజలను భయభ్రాంతులకు గురిచేసిన ఓ వ్యక్తికి 90 రోజులు, మరో వ్యక్తి కూడా మద్యం సేవించి ప్రజలను కర్రెలతో బెదిరించి విలువైన సీసీ కెమెరాలను ధ్వంసం చేసిన వ్యక్తికి 85 రోజుల జైలు శిక్షను సికింద్రాబాద్ 16 వ ప్రత్యేక మున్సిఫ్ మెజిస్ట్రేట్ న్యాయమూర్తి తీర్పును వెలవరించారు. అదేవిదంగా మరో ఐదుగురికి కూడా వివిద కేసుల్లో జైలు శిక్షను విధించినట్లు ఇన్స్‌పెక్టర్ మధులత పేర్కొన్నారు. ఎండి ఒసిమ్(18)కు 90 రోజులు, విషాల్ చంద్రహాస్ (30)కు 85 రోజులు, కర్ణం తులసీరామ్(29)కు 85 రోజుల పాటు, ఎండి జాని(26)కి (90) రోజులు, అంథోని మోసెస్(57) 8 రోజులు, గంగారం అభిజిత్ హనుమంతే(30)కు 90 రోజులు, లియోన్ మోసెస్(46)కు 10 రోజుల పాటు శిక్షను కరారు చేసినట్లు ఇన్స్‌పెక్టర్ మధులత పేర్కొన్నారు. మద్యం సేవించి న్యూసెన్స్ చేయడంతో పాటు శాంతి భద్రతల పరిరక్షణకు విఘాతం కల్గించిన వారికి,చట్టాన్ని ఉల్లగించిన వారి పట్ల పోలీస్ డిపార్ట్‌మెంట్ కఠిన చర్యలు తీసుకుంటుందని ఇన్స్‌పెక్టర్ పేర్కొన్నారు. కాగా సరైన ఆదారాలను పోలీసులు అందజేయడంతోనే వీరందరికి శిక్షపడింది.

జాతీయ జెండాల పంపిణీ

జాతీయ జెండాలను పంపిణీ చేస్తున్న హిందీ జర్నలిస్టు అసోసియేషన్

హైదరాబాద్ ఆగస్టు 12 ప్రభాతవార్త : భారత స్వతంత్ర్య వజ్రోత్సవాల్లో అందరూ పాల్గొని స్వాతంత్ర్య స్ఫూర్తిని చాటడం గర్వకారణమని కాచిగూడ కార్పొరేటర్ కన్నె ఉమా రమేష్ యాదవ్ అన్నారు. హిందీ జర్నలిస్టు అసోసియేషన్ అధ్యక్షుడు ప్రేమ్ చంద్ మునోద్ , ప్రధాన కార్యదర్శి భరత్ భట్‌ల ఆధ్వర్యంలో శుక్రవారం కాచిగూడ చౌరస్తా లోని ప్రముఖ స్వాంతంత్ర్య సమరయోధుడు వీరసావర్కర్ విగ్రహం వద్ద జాతీయ జెండాలను వారు పంపిణీ చేశారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటిపైన జాతీయ జెండాలను ఎగురవేసి సమైక్యతను చాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గోశాల ఫెడరేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు మహేశ్ అగర్వాల్ , టిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఊక రాజు గుప్తా, రిదేశ్ జాగీర్దార్, బి. భీంరాజ్ శివ పాల్గొన్నారు.

ఘనంగా ముత్యాలమ్మ అమ్మవారి వార్షికోత్సవ వేడుకలు

వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న జంపన ప్రతాప్

కంటోన్మెంట్, ఆగస్టు 12 ప్రభాతవార్త: కంటోన్మెంట్ ఆరో వార్డు పరిధిలోని మహాత్మానగర్ బస్తీలోని ముత్యాలమ్మ అమ్మవారి ఆలయ 12 వ వార్షికోత్సవాలు శుక్రవారం అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి.ప్రముఖ ఆధ్యాత్మిక గురువు వేణు యాధవ శర్మ మంత్రోచ్చరణాల మధ్య అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్, బోర్డు మాజీ సభ్యులు కొడకంచి పాండు యాదవ్, నియోజక వర్గ బిజెపీ నాయకులు భానుక మల్లికార్జున్ తధితరులు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు అమ్మవారికి బోనాలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో బస్తీ నాయకులు రాజు, ప్రేమ్, ఎల్లమ్మ, మల్లేష్, శ్రీను పాల్గొన్నారు.

రచనలు స్ఫూర్తిదాయం

చిక్కడపల్లి,ఆగస్టు 12 ప్రభాతవార్త: ప్రఖ్యాత రచయిత్రి డాక్టర్ కె.గీతా మాధవి రచించిన 'అపరాజిత' గత ముప్పయ్యేళ్ళ స్త్రీవాద కవిత్వ సంకలనం పుస్తకావిష్కరణ కార్యక్రమం 'నెచ్చెలి, వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా, వంశీ ఆర్ట్ థియేటర్స్ సంయుక్త ఆధ్వర్యంలో జరిగింది. బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో కార్యక్రమంలో సాహితి సమావేశం లో పుస్తకాన్ని ఆవిష్కరించారు.

ప్రతి ఒక్కరు ఇండ్లపై జాతీయ పతాకాలను ఆవిష్కరించి దేశభక్తిని చాటుకోవాలి

ఎస్‌పిఆర్ హిల్స్‌లో జాతీయ జెండా ఆవిష్కరణలో పాల్గొన్న హైదరాబాద్ సెంట్రల్ జిల్లా బిజేపి అధ్యక్షులు గౌతమ్‌రావు, మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

యూసుఫ్‌గూడ, ఆగష్టు 12, ప్రభాతవార్త : ప్రతి ఒక్కరు వారి వారి ఇండ్లపై జాతీయ పతాకాలను ఆవిష్కరించి దేశభక్తిని చాటుకోవాలని హైదరాబాద్ సెంట్రల్ జిల్లా బిజేపి అధ్యక్షులు గౌతమ్‌రావు అన్నారు. శుక్రవారం రహ్మత్‌నగర్ ఎస్‌పిఆర్‌హిల్స్‌లో హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధికార ప్రతినిది కొలన్ సత్యనారాయణ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జాతీయ పతాక ఆవిష్కరణలో సెంట్రల్ జిల్లా అధ్యక్షులు గౌతమ్‌రావు, మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈసందర్భంగా గౌతమ్ రావు మాట్లాడుతూ వజ్రోత్సవాల సందర్భంగా యువత త్రీరంగ యాత్ర చేస్తూ జాతీయ జెండాలను ఎగురవేయడం దేశవ్యాప్తంగా జరుపుకుంటున్నామని అన్నారు. కేంద్ర సాంస్కృతిక శాఖ మంత్రి కిషన్‌రెడ్డి నేతృత్వంలో ఈ మహోత్సవ కార్యక్రమాలు జరుగుతుందని వాడవాడలా, గ్రామగ్రామాలలో, ప్రతి మండలంలో ప్రతి జిల్లాలో ప్రతిరాష్ట్రంలో అన్ని ప్రాంతాలలో జాతీయ పతాకాలను ముద్రించి ప్రతి ఇంటికి పంపిణ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం నవ్వుతూ అమరులైనటువంటి 18సంవత్సరాల నుండి 70 సంవత్సరాల వయస్సు ఉన్నటువంటి వాళ్ళు కూడా ఈ స్వతంత్ర్య పోరాటంలో అది క్విట్ ఇండియా కావచ్చు, ఉప్పు సత్యాగ్రహం కావచ్చు వాళ్ళు నేచినటువంటి బట్టటు తిరస్కరించి కాదని ధరించాలని గాంధీ మహాత్ముడు చెప్పిన దాన్ని ఈ చరిత్ర అంతా రాబోయే తరాలకు తెలియపరచాల్సిన బాధ్యత మన అందరిపైన ఉందన్నారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గంలోని ప్రతి డివిజన్ బిజేపి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ జెండా ఎగురవేయాలి : కార్పోరేటర్

జెండాలను పంపిణీ చేస్తున్న కార్పోరేటర్ రోజాదేవి

వివేకానందనగర్ కాలనీ, ఆగస్టు 12, ప్రభాతవార్త : భారత స్వాతంత్ర 75వ వజ్రోత్సవాన్ని పురస్కరించుకుని వివేకానందనగర్ డివిజన్ రామకృష్ణవీధి అసోసియేషన్ అధ్యక్షులు పురందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇంటింటికి జెండా పంపిణీ కార్యక్రమానికి కార్పోరేటర్ మాధవరం రోజాదేవి రంగారావు ముఖ్య అతిథిగా విచ్చేసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ మాట్లాడుతూ దేశ ప్రజలకు స్వాతంత్ర్యాన్ని మించిన పండగలేదని, 75సంవత్సరాల స్వేచ్ఛా స్వాతంత్ర్యాన్ని ప్రపంచానికి చాటే విధంగా నిర్వహించడం గర్వంగా ఉందన్నారు. ఎందరో మహానుభావులు, స్వతంత్ర సమర యోధులు చేసిన పోరాటాల ఫలితంగానే నేడు దేశ ప్రజలు, స్వేచ్ఛా, స్వతంత్రంతో జీవిస్తున్నారని వారు గుర్తు చేశారు. స్వతంత్ర సమరయోధులు చేసిన పోరాటాల ఫలితంగానే నేడు దేశ ప్రజలు మర్చిపోరని అన్నారు. వారి స్ఫూర్తితో నేటి తరం ముందుకు సాగాలని, ప్రతి ఇంటిపై జెండా ఎగరవేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్, వెంకటేశ్వరరావు, సూర్యనారాయణ,యువతి యువకులు పాల్గొన్నారు.

మార్కండేయ స్వామి మహోత్సవాలలో పాల్గొన్న హర్యానా గవర్నర్

చార్మినార్,ఆగష్టు 12 ప్రభాతవార్త : మన దేశ సంస్కృతి, సంప్రదాయాలు చాలా గొప్పవని హర్యానా రాష్ట్ర గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు.పాతబస్తీ దూద్‌బౌలికి చెందిన మార్కండేయ భక్త సమాజ్ ఆధ్వర్యంలో రాఖీ పౌర్ణమి సందర్భంగా శుక్రవారం నిర్వహించిన మార్కండేయ స్వామి ఊరేగింపులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ మాట్లాడుతూ పాతబస్తీ లో శ్రీ మార్కండేయ భక్త సమాజ్ ఆధ్వర్యంలో మహోత్సవాలను నిర్వహిస్తున్నందుకు అభినందిస్తున్నానని తెలిపారు.రాష్ట్ర బిజెపి ఓబిసి సెల్ అధ్యక్షులు అలె భాస్కర్, గాంధీనగర్ డివిజన్ కార్పొరేటర్ విజయ్ కుమార్, బిజెపి నాయకులు కునాల్‌రావు,శ్రీ మార్కండేయ భక్త సమాజ్ అధ్యక్షులు శంకర్‌తో పాటు పలువురు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. హుస్సేనీ ఆలం నుంచి ప్రారంభమైన ర్యాలీ సిప్లిగంజ్,దూద్‌బౌలి, గొల్లకిడికితో పాట పలు ప్రాంతాలలో కొనసాగింది. ర్యాలీ సందర్భంగా హుస్సేనీఆలం పోలీస్ స్టేషన్ సిఐ నరేష్ కుమార్ ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

చార్మినార్ నుంచి కాశ్మీర్ వరకు దేశ తిరంగా యాత్ర..

షేక్‌పేట్‌కు చెందిన పూస రాకేష్ చారిత్రక చార్మినార్ నుంచి కాశ్మీర్ వరకు నిర్వహిస్తున్న దేశ తిరంగా యాత్ర

చార్మినార్, ఆగష్టు 12 ప్రభాతవార్త : 75వ స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాలను పురస్కరించుకుని నగరంలోని షేక్‌పేట్‌కు చెందిన పూస రాకేష్ చార్మినార్ నుంచి కాశ్మీర్ వరకు దేశ తిరంగా యాత్రను నిర్వహించాలని తలపెట్టారు.చార్మినార్ శ్రీ భాగ్యలక్ష్మీ మందిరంలో భాగ్యలక్ష్మీ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం చార్మినార్ నుంచి కాశ్మీర్‌కు ద్విచక్ర వాహనంపై బయలు దేరి వెళ్లారు.భారత్ సేవాదల్‌కు చెందిన ప్రతినిధులు దేశ తిరంగా యాత్రను ప్రారంభించారు.ఈ సందర్భంగా షేక్‌పేట్‌కు చెందిన పూస రాకేష్ మాట్లాడుతూ 75వ స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాలను పురస్కరించుకుని చార్మినార్ నుంచి కాశ్మీర్ వరకు దేశ తిరంగా యాత్రను నిర్వహిస్తున్నానని తెలిపారు.చార్మినార్ నుంచి మహారాష్ట్ర,మధ్యప్రదేశ్,యుపి,ఢిల్లీ నుంచి కాశ్మీర్ వరకు దేశ తిరంగా యాత్ర కొనసాగుతుందని ఆయన తెలియజేశారు.దేశ సరిహద్దులలో విధులు నిర్వహిస్తున్న మన దేశానికి చెందిన సైనికులకు నగరానికి చెందిన మహిళలు ఇచ్చిన రాఖీలను కట్టనున్నామని ఆయన తెలిపారు.75వ స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాలను పురస్కరించుకుని యాత్రలో డబ్బై ఐదు జాతీయ జెండాలను ఎగురు వేయనున్నామని ఆయన తెలియజేశారు.దేశ సమైక్యత కోసం 2500 కిలో మీటర్లు వరకు దేశ తిరంగా యాత్రను నిర్వహిస్తున్నానని పూస రాకేష్ వెల్లడించారు.ఈ కార్యక్రమంలో భారత్ సేవాదళ్‌కు చెందిన పలువురు పాల్గొన్నారు.

నాగమయ్యకుంట బస్తీ వాసుల ఆందోళన.. పరిస్థితి ఉద్రిక్తం

చిక్కడపల్లి, ఆగస్టు 12 ప్రభాతవార్త: వివిస్టీ రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా నాగమయ్యకుంట బస్తీ కమ్యునిటీ హాల్ స్థల సేకరణ పనులను స్థానికులు అడ్డుకోవడంతో కొంత ఉద్రిక్తత పరిస్థితి ఏర్పడింది. తమ బస్తీకి చెందిన కమ్యునిటీ హాల్ స్థలాన్ని రోడ్డు విస్తరణ కోసం వినియోగించకూడదంటూ స్థానికులు అభ్యంతరం చెప్పారు. శుక్రవారం సంబంధిత అధికారులు నాగమయ్యకుంట బస్తీకి చెందిన స్థలాన్ని చదును చేసే ప్రయత్నం చేయగా స్థానికులు అభ్యంతరం చెప్పారు. కమ్యునిటీ హాల్ కోసం కేటాయించిన స్థలం రోడ్డు విస్తరణ కోసం వినియోగించడం సరికాదని, విస్తరణ పరిధిని తగ్గించాలని కోరారు. కమ్యునిటీ హాల్ నిర్మించుకోవడానికి స్థలం చూపించిన తర్వాతనే పనులు చేపట్టాలని బస్తీ సంఘం అధ్యక్షుడు సాయిలు, నాయకులు సతీష్, జ్ఞానేశ్వర్, హరీష్‌లు కోరారు. ఈ కార్యక్రమంలో శివశంకర్, చిన్నా, నరేందర్ పాల్గొన్నారు.

తెలంగాణ ప్రభుత్వం
హైదరాబాద్ మహానగర పాలక సంస్థ
సూపరింటెండింగ్ ఇంజనీర్-M, LB నగర్ జోన్
GHMC
సంక్షిప్త టెండరు ప్రకటన
క్ర.నెం.1, నిట్ నెం.19/SEM/LBNZ/GHMC/J2&J3/2022-23, తేదీ: 11.08.2022, పని పేరు: GHMC, ఎల్.బి.నగర్ జోన్‌లో రెండు (2) ఇంక్లస్ అభివృద్ధి పనులు, రెండు (2) కాలిబాట పనులు. మొత్తం లక్షలలో: 507.50, బిడ్ సీల్కరణకు ప్రారంభ/చివరి తేదీలు, సమయం: డౌన్‌లోడ్ ప్రారంభ తేది: 18.08.2022 మ.3.00 గం., బిడ్ డాళులకు ముగింపు తేది: 25.08.2022 మ.3.00 గం. టెక్నికల్ బిడ్ తెరుచు తేది: 25.08.2022 మ.3.30 గం., ఫైనల్ బిడ్ తెరుచు తేది: 25.08.2022 మ.3.40 గం. పేరు, చిరునామా: కార్యాలయం ఫోన్ నం.SE-M, LBNZ GHMC, జోనల్ కార్యాలయము, గడ్డి అన్నారం, హైదరాబాద్. Ashokreddy.v@gov.in 701362708. తదుపరి వివరాలు @ https://tender.telangana.gov.in చద్ద చూడవచ్చును.
DIPR.No.5595-PP/CL/Advt/1/2022-23, తేదీ: 12.08.2022 సం/- సూపరింటెండింగ్ ఇంజనీర్-M, ఎల్.బి.నగర్ జోన్, GHMC

తెలంగాణ ప్రభుత్వం
గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్
కార్యనిర్వాహక ఇంజనీరు, హుస్సేన్‌సాగర్ లేక్ డివిజన్, హైదరాబాద్
GHMC
ఈ క్రింది పనికి బిడ్లను ఆహ్వానించడమైనది. క్ర.సం.1 నుండి 3: ఇ-ప్రొక్యూర్‌మెంట్ నోటీస్ నం. మరియు తేదీ: 1) 03/EE/HSLD/2022-23, తేది:06.08.2022, 2) 04/EE/HSLD/ 2022-23,తేది:06.08.2022,3)05/EE/HSLD/2022-23,తేది:06.08.2022. పనిపేరు: 1) జి.హెచ్.ఎమ్.సి-లేక్స్-వరాకాలంలో పరద పర్యవేక్షణ కోసం హైదరాబాద్ జిల్లా అసంతగానికుంట, షేక్‌పేట్ (M) వద్ద R&D నిర్మాణం యొక్క ఆపరేషన్ మరియు నిర్వహణ కోసం అంచనాలు. 2) జి.హెచ్.ఎమ్.సి-లేక్స్-వరాకాలంలో పరద పర్యవేక్షణ కోసం గుర్రం చెరువు, కందికల్ (బార్కాస్), బండ్లగూడ (M) వద్ద తూముల నిర్మాణ మరమ్మతులు. 3) జి.హెచ్.ఎమ్.సి-లేక్స్-మూసాపేట్ కుంట (ID 2941) కాటేదాన్ (V), రాజేంద్రనగర్ (M), రంగారెడ్డి జిల్లా వద్ద బండ్ బలోపేతం మరియు తూము నిర్మాణం కోసం అంచనా. అంచనా విలువ (రూ.లలో): 1) రూ.4,97,950-00 or Say రూ.4.97 లక్షలు.2) రూ.3,16,293-00 or Say రూ.3.16 లక్షలు.3) రూ.19,55,352-00 or Say రూ.19.56 లక్షలు. పై టెండరు ప్రారంభ తేది: 08.08.2022

ఘనంగా భారత స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకలు

జాతీయ జెండాలను పంపిణీ చేస్తున్న

కర్మన్‌ఘాట్ హనుమాన్ దేవాలయంలో.. కూచిపూడి నృత్యాన్ని ప్రదర్శిస్తున్న దృశ్యం

రామంతాపూర్‌లో జాతీయ జెండాలు పంపిణీ చేస్తున్న రాగిడి లక్ష్మారెడ్డి తదితరులు

నెహ్రూనగర్‌లో చిన్నారులకు జెండాలు పంపిణీ చేస్తున్న బోదాసు లక్ష్మినారాయణ తదితరులు

జాతీయ జెండాలతో ర్యాలీ నిర్వహిస్తున్న మహిళలు

ర్యాలీ నిర్వహిస్తున్న ఎం.కృష్ణమూర్తి తదితరులు

వైశాలినగర్‌లో జాతీయ జండాలు పంపిణీ చేస్తున్న శ్వేత మధుకర్‌రెడ్డి

ద్విచక్ర వాహనదారుడికి జాతీయ జండా అందజేస్తున్న అరుణ రవీందర్‌రెడ్డి

ర్యాలీ నిర్వహిస్తున్న చైర్మన్ అనితానాయక్, రాజేశ్వర్, వెంకటరమణ, దడువై రాధాకృష్ణ

జాతీయ జెండాలను పంపిణీ చేస్తున్న శ్రీకాంత్‌రెడ్డి, మోహన్‌రెడ్డి తదితరులు

జెండాల పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ భాగ్యలక్ష్మి

జాతీయ జెండాల పంపిణీ చేస్తున్న రాజశేఖర్‌రెడ్డి, రవికుమార్ తదితరులు

జాతీయ జెండాలను పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ లచ్చిరెడ్డి తదితరులు

జాతీయ జెండాల పంపిణీ చేస్తున్న అధికారులు ఫయామ్, ప్రకాష్ తదితరులు

మలక్‌పేట, సైదాబాద్, రామంతాపూర్, వనస్థలిపురం, తార్నాక, సరూర్‌నగర్, కుషాయిగూడ, ఉప్పల్, ఆగస్టు 12 ప్రభాతవార్త: స్వాతంత్ర్య వజ్రోత్సవాలను పురస్కరించుకొని మలక్‌పేట మహబూబ్ మాన్షన్ మార్కెట్‌లో వ్యాపారస్తులు, అధికారులు జాతీయ జెండాలతో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ అనితానాయక్, డైరెక్టర్ మైల రవికుమార్, అగ్రిబ్రేడర్స్ అధ్యక్షుడు దేవర రాజేశ్వర్, ఆనియన్ అసోసియేషన్ అధ్యక్షుడు చేగూరి వెంకటరమణ, దుగ్గ జగదీష్, మిర్చి అసోసియేషన్ అధ్యక్షుడు వంజరి వినోద్‌కుమార్, అసోసియేషన్ అసోసియేషన్ అధ్యక్షుడు దడువై ప్రకాషరావు, ఎం.కృష్ణ మూర్తి, శ్రీనివాస్, అశోక్, ఎస్‌జిఎస్ దామోదర్, దడువై కృష్ణమూర్తి, కార్యదర్శి రవికుమార్, వ్యాపారస్తులు, హమాలీ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేటర్ ఆధ్వర్యంలో... మూసారాంబాగ్ డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో డివిజన్ కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి జాతీయ జెండాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముజీబ్, గణేష్, సుభాష్, నాయకులు రాముయాదవ్, గణేష్, దినేష్, సురేష్, ఉదయ్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా అక్బర్‌బాగ్ డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో మలక్‌పేట టౌన్ ప్లానింగ్ ఎసిపి ఫయామ్, అధికారులు ప్రకాష్, సునితలు జాతీయ జెండాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నర్సింహ్మ, గౌస్, సన్ని, అల్తాఫ్ తదితరులు పాల్గొన్నారు. ఓల్డ్ మలక్‌పేటలోని పలు ప్రాంతాల్లో డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొమిరెల్లి రాజశేఖర్‌రెడ్డి జాతీయ జెండాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చౌకి రవికుమార్, చీపురు రాజారావు, చౌకి విజయ్‌కుమార్, రాజేష్ పటేల్, ప్రవీణ్‌కుమార్, సరళారెడ్డి, సౌమ్య తదితరులు పాల్గొన్నారు.

ఐఎస్ సదన్ డివిజన్‌లో... నాగార్జున కాలనీ, వైశాలినగర్, బాలాజినగర్, బృందావన్ కాలనీ, కృష్ణానగర్ కాలనీలలో కార్పొరేటర్ జంగం శ్వేత, భాగ్యనగర్ జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు జంగం మధుకర్‌రెడ్డిలు ఇంటింటికి తిరుగుతూ జాతీయ జండాలు అందజేశారు.

కర్మన్‌ఘాట్ హనుమాన్ దేవాయంలో... కర్మన్‌ఘాట్ హనుమాన్ దేవాలయంలో కూచిపూడి నృత్యాన్ని ప్రదర్శించారు. చండీ హోమాన్ని నిర్వహించారు. శ్రావణ పౌర్ణమిని పురస్కరించుకుని సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించారు. సంతోషిమాత అమ్మవారి జన్మదినం సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు.

బిఎన్‌రెడ్డినగర్ డివిజన్‌లో.. ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరూ ఇంటిపై జాతీయజెండా ఎగరువేయాలని బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా డివిజన్‌లోని పలు కాలనీలో జాతీయ జెండాలను పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రతినిధులు రాజుగౌడ్, కిషన్, చంద్రశేఖర్, క్రాంతి, సాయికుమార్, విష్ణువర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వనసలిపురం డివిజన్‌లో... వనస్థలిపురం డివిజన్‌లోని పలు కాలనీల్లో రంగారెడ్డి జిల్లా అర్బన్ బిజెపి కార్యవర్గ సభ్యులు నాయిని శ్రీకాంత్‌రెడ్డి, నాగార్జున కాలనీ అధ్యక్షుడు లట్టుపల్లి మోహన్‌రెడ్డి జాతీయ జెండాలను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో భవిష్య స్కూల్ డైరెక్టర్ రమాదేవిశ్రీనివాస్‌రెడ్డి, ప్రిన్సిపల్ సంతోష్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

రామంతాపూర్‌లో.... రామంతాపూర్‌లోని పలు ప్రాంతాల్లో కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షుడు మందముల్ల పరమేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో పలువురు పార్టీ నేతలు పాల్గొని స్థానికులకు జాతీయ జెండాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ్యాప్తంగా 75వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు వైభవంగా చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు తౌఫిక్, డివిజన్ అధ్యక్షుడు ఎండి.రఫీక్, నాయకులు తవిడబోయిన గిరిబాబు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అకారపు అరుణ్‌కుమార్, జలీల్‌పాషా తదితరులు పాల్గొన్నారు.

బాలాపూర్‌లో... ఆజాదీ కా అమృతోత్సవ్ కార్యక్రమాన్ని పురస్కరించుకొని ప్రతి ఇంటిపై జెండా ఎగుర వేయాలని రాష్ట్ర బిజెపి సీనియర్ నాయకుడు, సింగిల్ విండో మాజీ చైర్మన్ కొలన్ శంకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం బాలాపూర్‌లోని తన నివాసంపై జాతీయ జెండాను ఎగుర వేశారు. అనంతరం ఆయన ఉచితంగా జెండాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సర్వేష్, పెద్ద సుధాకర్, అర్జున్ గౌడ్, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

జనశిక్షణ సంస్థ ఆధ్వర్యంలో... ఆజాదీ కా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా శుక్రవారం రంగారెడ్డి జిల్లా జన శిక్షణ్ సంస్థాన్ ఆధ్వర్యంలో శుక్రవారం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని అల్మాస్‌గూడ రాజీవ్ గృహకల్పలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి ర్యాలీని ప్రారంభించి మాట్లాడుతూ ప్రతి ఇంటిపై జెండా ఎగురవేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ రామ్మోహన్, కార్పొరేటర్ ముత్యాల లలితా కృష్ణ, ఆర్‌పిలు సరిత, విజయలక్ష్మి, జన శిక్షణ రిసోర్స్ పర్సన్లు విజయలక్ష్మి, స్థానికులు పాల్గొన్నారు.

కాప్రా సర్కిల్ పరిధిలో... భారతదేశ స్వాతంత్ర విలువలు పిల్లలకు తెలుపాలని టిఆర్ఎస్ సీనియర్ నాయకులు బోదాసు లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. వజ్రోత్సవ వేడుకలు పురస్కరించుకుని కాప్రా సర్కిల్ పరిధిలోని నెహ్రూనగర్‌లో విద్యార్థులకు ఇంటింటికి జాతీయ జెండాలను పంపిణీ చేసి మహిళలకు, పిల్లలకు మిఠాయిలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాగారం బాబు, నాగారం చంద్రశేఖర్, గద్దల దుర్గయ్య, వెంకటేష్, మహేష్, శ్రీను, రాము, మోహన్ పలువురు నాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

అనుబంధాలకు ప్రతీక రక్షాబంధన్

ఎమ్మెల్యే సుభాష్‌రెడ్డికి రాఖీ కడుతున్న మహిళలు

మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్‌కు రాఖీలు కడుతున్న మహిళలు

సురేందర్‌రెడ్డి, సుభాష్‌చందర్జీలకు రాఖీలు కడుతున్న మహిళలు

సోదరుడికి రాఖి కడుతున్న కార్పొరేటర్ శాంతిశేఖర్

ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, నాయకులు రఘుమా రెడ్డికి రాఖీలు కడుతున్న మహిళలు

కార్పోరేటర్ దేవేందర్‌రెడ్డికి రాఖీలు కడుతున్న మహిళలు

దామోదర్‌కు, రవికాంత్‌లకు రాఖీలు కడుతున్న చైర్మన్ అనితానాయక్

సిఎం కెసిఆర్ ఫ్లెక్సీకి, చైర్మన్ వాసుదేవరెడ్డికి రాఖీలు కడుతున్న దివ్యాంగ మహిళలు

రామ్మోహన్‌గౌడ్‌కు రాఖీ కడుతున్న సోదరిమణి జ్యోతి, మహిళలు

కెసిఆర్ ఫ్లెక్సీకి రాఖీ కడుతున్న సామ స్వప్నసుందర్‌రెడ్డి ఇతర మహిళలు

మలక్‌పేట, వనస్థలిపురం, ఎల్.బి.నగర్, ఉప్పల్, సైదాబాద్, ఆగస్టు 12 ప్రభాతవార్త : మంత్రి కెటిఆర్ పిలుపుమేరకు మలక్‌పేట నల్గొండ చౌరస్తాలోని వికలాంగుల సంక్షేమ భవన్‌లో రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ ఛైర్మన్ డాక్టర్ వాసుదేవరెడ్డి ఆధ్వర్యంలో సిఎం కెసిఆర్ ఫ్లెక్సీకి, ఆయనకు దివ్యాంగ మహిళలు, సంస్థ ఉద్యోగులు రాఖీలు కట్టి వేడుకలు నిర్వహించి శుభాకాంక్షలు తెలిపారు.

మలక్‌పేటలో మార్కెట్‌లో... రక్షాబంధన్ వేడుకల్లో భాగంగా మలక్‌పేట మహబూబ్ మాన్షన్ మార్కెట్‌లో ఛైర్మన్ కార్యాలయంలో నగర వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ అనితానాయక్ ఎస్‌జిఎస్ దామోదర్, డైరెక్టర్ మైల రవికాంత్‌లకు రాఖీలు కట్టి మిఠాయిలు తినిపించారు.

రామ్మోహన్‌గౌడ్ నివాసంలో... రాఖీపౌర్ణమి సందర్భంగా ఎల్‌బినగర్ టిఆర్ఎస్ ఇంఛార్జి ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్ నివాసానికి పలువురు మహిళలతో పాటు సోదరిమణి జ్యోతి, బ్రహ్మకుమారీలు, గాయత్రీనగర్ బ్యాంక్ కాలనీ అధ్యక్షురాలు సరస్వతితోపాటు గౌరి, రజని, పద్మ, లక్ష్మి, ప్రమీల, రేణుక, గంగ తదితరులు ఆయనకు రాఖీలు కట్టి రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఎన్‌రెడ్డినగర్ మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మీప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

నాగలక్ష్మి ఆధ్వర్యంలో... గడ్డిఅన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ ఎస్.నాగలక్ష్మియాదగిరిముదిరాజ్ ఆధ్వర్యంలో రక్షాబంధన్ వేడుకలు నిర్వహించారు. పలువురు పాత్రికేయులకు ఆమె రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.యాదగిరిముదిరాజ్, సతీష్‌కుమార్, వర్షినిప్రియ, హర్షినిప్రియ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి నివాసంలో... రక్షబంధన్ సందర్భంగా ఎల్‌బినగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డికి పలువురు మహిళలు, బ్రహ్మకుమారి సబ్యులు రాఖీలు కట్టి రక్షబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. రాఖీలు కట్టిన మహిళలకు వజ్రోత్సవాల సందర్భంగా జాతీయ పతాకాలను ఎమ్మెల్యే అందజేశారు.

ఉప్పల్‌లో... ఉప్పల్‌సర్కిల్ పరిధిలోని పలుప్రాంతాల్లో రాఖీ పౌర్ణమి సందర్భంగా ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డికి పలువురు మహిళలు నేతలు రాఖీ కట్టారు. అనంతరం స్వీట్లు పంచిపెట్టారు. ప్రజలు అనందోత్సవాలతో రాఖీ వేడుకలు చేసుకోవాలని సూచించారు. రామంతాపూర్‌లో మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ నివాసంలో పలువురు మహిళ మోర్చ నేతలు కలిసి రాఖీ కట్టారు.

సైదాబాద్‌లో... సైదాబాద్‌లోని భాగ్యనగర్ జిల్లా బిజెపి అధ్యక్షుడు సంరెడ్డి సురేందర్‌రెడ్డి నివాసంలో రక్షాబంధన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు దశరథలక్ష్మి, ప్రధాన కార్యదర్శులు మంజుల రెడ్డి, రుక్మిణి, సైదాబాద్ అధ్యక్షురాలు సంధ్య తదితరులు జిల్లా అధ్యక్షుడు సంరెడ్డి సురేందర్‌రెడ్డితో పాటు నగర మాజీ డిప్యూటీ మేయర్ సుభాష్ చందర్జీలకు రాఖీలు కట్టి మిఠాయి తినిపించారు. బ్రహ్మకుమారి ఆర్గనైజేషన్‌కు చెందిన మహిళలు రాఖీ పౌర్ణమి వేడుకల్లో పాల్గొన్నారు.

అనంతరం బ్రహ్మ కుమారి ఆర్గనైజేషన్‌కు చెందిన మహిళలకు సురేందర్‌రెడ్డి జాతీయ జండాలు ఉచితంగా అందజేశారు.

చంపాపేట, ఐఎస్ సదన్‌లలో... చంపాపేటడివిజన్ మాధవ నగర్ కాలనీలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డికి, టిఆర్ఎస్‌నాయకులు నల్ల రఘుమారెడ్డి, ముదుపు రాజిరెడ్డిలకు టిఆర్ఎస్ మహిళా విభాగం అధ్యక్షురాలు రోజారెడ్డి, సభ్యులు రాఖీలు కట్టి మిఠాయిలు తినిపించారు.

కెసిఆర్ ఫ్లెక్సీకి రాఖీ కట్టిన సామ స్వప్న ... ఐఎస్‌సదన్ డివిజన్ కేశవనగర్‌లో జరిగిన కార్యక్రమలో సిఎం కెసిఆర్ ఫ్లెక్సీకి మాజీ కార్పొరేటర్ సామ స్వప్న సుందర్‌రెడ్డి రాఖీ కట్టారు.

మల్లాపూర్‌లో... మల్లాపూర్ వార్డు కార్యాలయంలో కార్పోరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డికి పలువురు టిఆర్ఎస్ మహిళలు, స్థానికులు రాఖీలు కట్టి స్వీట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎండీ పర్వీన్, రహేణ, సుశీల, బురుగు సుశీల, చింతపల్లి ఆండాలు తధితరులు కార్పోరేటర్‌కు రాఖీలు కట్టారు.

నాచారం డివిజన్‌లో... నాచారం డివిజన్‌లో స్థానిక కార్పోరేటర్ శాంతి సాయిజన్ శేఖర్ పలువురి నాయకులు, కార్యకర్తలకు రాఖీలు కట్టి స్వీట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు శాయిజన్ శేఖర్, ఐటిపాముల శ్రీనివాస్, రవి తధితరులు పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో శ్రీసంతోషిమాత జయంతి మహోత్సవం

శ్రీసంతోషిమాత అమ్మవారు

ఎల్.బి.నగర్, ఆగస్టు 12 ప్రభాతవార్త: దిల్‌సుఖ్‌నగర్ భవానినగర్‌లోని శ్రీసీతారామాంజనేయస్వామి, శ్రీసంతోషిమాత దేవాలయంలో శ్రావణమాస పౌర్ణమి సందర్భంగా శ్రీసంతోషిమాత అమ్మవారి జయంతి మహోత్సవం శుక్రవారం వేద బ్రాహ్మణుల మంత్రోచ్చారణ మధ్య భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గోక్షీర సహస్ర శంఖాభిషేక కార్యక్రమం శాస్త్రయుక్తంగా నిర్వహించారు. ఉదయం ధజారోహణం, దోలారోహణం, మహా మంగళహారతి, మంత్రపుష్పం తదితర కార్యక్రమాలను నిర్వహించారు. జగద్గురు పుష్పగిరి శంకరాచార్య మహా సంస్థానం పిఠాధిపులు విద్యాశంకరభారతిస్వామి ఆశీస్సులతో అమ్మవారి జయంతి మహోత్సవం నిర్వహించినట్లు దేవాలయం కమిటీ ప్రతినిధులు తెలిపారు.

ఘనంగా తుర్కయాంజాల్‌లో ఏఐఎస్ఎఫ్ ఆవిర్భావ వేడుకలు

జెండాను ఆవిష్కరిస్తున్న ఎఐఎస్ఎఫ్ నాయకులు

తుర్కయాంజల్, ఆగస్టు 12 ప్రభాతవార్త : తుర్కయంజల్ మున్సిపాలిటీలోని మన్నెగుడ చౌరస్తాలో ఎఐఎస్ఎఫ్ యాంజాల్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎఐఎస్ఎఫ్ ఆవిష్కరణ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పి.శివ కుమార్ పాల్గొని జెండా ఎగురవేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం రాకపూర్వమే దేశంలోనే మొట్టమొదటి విద్యార్థి సంఘంగా ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నో మహానగరంలో భగత్‌సింగ్, రాజ్‌గుర్, సుఖ్‌దేవ్, ఆజాద్‌ల ఇంకా ఎందరో వీరుల ఆశయ సాధనకోసం బబ్రుద్దీన్‌బాసు, ప్రేమ్‌నారాయణ భార్గవ్‌ల నాయకత్వాన 1936 ఆగస్టు12 ఏఐఎస్ఎఫ్ ఆవిర్భవించిందన్నారు. మలిదశ తెలంగాణ పోరాటంలో హాస్టళ్ల సమస్యలపై, విద్య వ్యతిరేక విధానాల అవలంబిస్తున్న పాలకులపై అలుపెరుగని సమరశీల పోరాటాలు చేసి దేశంలో ఎన్నో విజయాలు సాధించిందని, ఇంతటి పోరాట త్యాగాల చరిత్ర కలిగిన ఏఐఎస్ఎఫ్ ఒక్కటే అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ తుర్కయంజాల్ అధ్యక్షులు పల్లపు శివ, రాజు, నవీన్, రాహుల్, ప్రవీణ్, భాను తదితరులు పాల్గొన్నారు.

మేము ఉంటున్న స్థలాన్ని వదిలి పెట్టం: గుడిసెవాసులు

సైదాబాద్, ఆగస్టు 12 ప్రభాతవార్త: గత నలభై సంవత్సరాలుగా గుడిసెలు వేసుకుని ఉంటున్న తమను ఇక్కడ నుంచి వెళ్లమంటే ఎక్కడకు వెళ్లాలంటూ లోకాయుక్త కాలనీలోని గుడిసెవాసులు వాపోతున్నారు. ఉన్న స్థలంలోనే తమకు పట్టాలు ఇవ్వాలంటూ గుడిసెవాసులు ఆమరణ దీక్షను చేపట్టారు ఈ సందర్భంగా గుడిసెవాసులు మాట్లాడుతూ జిఓ 58 కింద తమకు పట్టాలు ఇవ్వాలని దరఖాస్తు చేయడం జరిగిందని, గతంలో రెవిన్యూ అధికారులు కూడా తమకు ఇదే స్థలంలో పట్టాలు ఇస్తామని, డబుల్ బెడ్ రూం ఇండ్లు కట్టిస్తామని చెప్పడం జరిగిందని, అయితే ఇప్పుడు అకస్మాత్తుగా ఈ స్థలం ప్రైవేటు వ్యక్తులదని, వారు కోర్టులో గెలిచారని, మీరు ఇక్కడ నుంచి ఖాళీ చేయాలని పోలీసులు, ఎమ్మార్వో చెబుతున్నారని వారు వాపోయారు. నలభై సంవత్సరాలుగా ఇక్కడే ఉంటున్న తాము ఎక్కడకు వెళ్లాలని, ఇక్కడ నుంచి బలవంతంగా వెళ్లగొడితే తమకు ఆత్మహత్యలే శరణ్యమని వారు వాపోయారు.

పేద విద్యార్థినికి ఉప్పల ఫౌండేషన్ చేయూత

ఎల్.బి.నగర్, ఆగస్టు 12 ప్రభాతవార్త : నిరుపేద కుటుంబానికి చెందిన 9వ తరగతి విద్యార్థిని పైచదువుల నిమిత్తం ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ తెలంగాణ విభాగం ఆధ్వర్యంలో రూ.10వేల ఆర్థిక సహాయం అందజేశారు. అన్నారంలో నివాసం ఉంటున్న రోజువారి కూలీ పనిచేసుకునే సింహాద్రి సుబ్బయ్య కూతురు ధనలక్ష్మికి పైచదువుల నిమిత్తం ఇంటర్ నేషనల్ వైశ్య ఫెడరేషన్ తెలంగాణ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్త హాజరై విద్యార్థినికి చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐవిఎఫ్ ప్రతినిధులు కూర నాగరాజు, సురేష్, విద్యార్థిని తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నేషనల్ బాక్సింగ్ ఛాంపియన్ షిప్ పోటీల్లో కాంస్య పతకం విజేత గుణనిధికి సన్మానం

విజేతను అభినందిస్తున్న మేయర్ పారిజాత

సరూర్‌నగర్, ఆగస్టు 12 ప్రభాతవార్త: చెన్నైలో జరిగిన నేషనల్ బాక్సింగ్ ఛాంపియన్ షిప్ పోటీల్లో కాంస్య పతకం సాధించిన బడంగ్‌పేట్ కార్పొరేషన్‌లోని సాయినగర్‌కు చెందిన పి.గుణనిధిని కాలనీవాసులు ఘనంగా సన్మానించారు. ఇటీవల భారత బాక్సింగ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన ప్రతిష్టాత్మక పోటీల్లో తెలంగాణ నుండి పాల్గొన్న గుణనిధి హోరాహోరీగా పోరాడి చివరకు కాంస్య పతకం సాధించింది. ఈ నేపథ్యంలో కాలనీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమెను శాలువాలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమానికి హాజరైన మేయర్ చిగిరింత పారిజాత, గుణనిధిని శాలువాతో సన్మానించి అభినందించారు.

ఘనంగా దీక్ష జూనియర్ కళాశాల ఫ్రెషర్స్‌డే వేడుకలు

జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ఎసిపి శ్రీధర్‌రెడ్డి

సైదాబాద్, ఆగస్టు 12 ప్రభాతవార్త: దీక్ష జూనియర్ కళాశాల ఫ్రెషర్స్‌డే వేడుకలను కర్మన్‌ఘాట్‌లోని ఎస్ కన్వెన్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా ఎల్‌బినగర్ ఎసిపి శ్రీధర్‌రెడ్డి, ఎస్‌బిఐ రిటైర్డ్ ఎజిఎం ఎస్.వి.ఎస్.ఎం శాస్త్రిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువులో రాణించడమే గాకుండా మంచి పౌరులుగా ఎదగాలన్నారు. స్వామి వివేకానందుడి జీవితాన్ని విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో దీక్ష కళాశాల అడ్మిన్ హెడ్ క్రాంతికుమార్, వెంకన్న, శివ ప్రసాద్, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో ఎల్‌బినగర్ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో గాయత్రీ యజ్ఞం, గాయత్రీ ధారణ

గాయత్రి యజ్ఞం చేస్తున్న పద్మశాలి సంఘం నాయకులు

ఎల్.బి.నగర్, ఆగస్టు 12 ప్రభాతవార్త: రాఖీ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఎల్‌బినగర్ సర్కిల్ పద్మశాలి సంఘం ఎల్‌బినగర్‌లోని శ్రీప్రసన్నాంజనేయస్వామి దేవాలయంలో గాయత్రీ ధారణ, గాయత్రీ హోమం, సామూహిక రక్షాబంధన్ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు పున్న గణేష్‌నేత మాట్లాడుతూ గత 33సంవత్సరాలనుండి ఇడం సుదర్శన్ కుటుంబ సహకారంతో ఈకార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. రాఖీ పౌర్ణమి నాడు దారం పుట్టినరోజు అని, జంధ్యాల పున్నమని అందుకే ఈ పవిత్రమైన రోజున గాయత్రిధారణ, గాయత్రీ యజ్ఞం పద్మశాలి కులబాంధవులు జరుపుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వేముల రామునేత, గడ్డం లక్ష్మీనారాయణ, కౌకుంట్ల రవితేజ, జిల్లా సూర్యకాంత్, జెల్ల జగన్నాథం, చెరిపల్లి ప్రభాకర్, తల్లాటి రమేష్‌నేత, పున్న రమేష్, గుర్రం విశ్వేశ్వర్, సీతవెంకటేశం, పొట్టబత్తిని నగేష్, కస్తూరి శ్రీనివాసులు, జెల్ల నరేందర్, కొండబత్తుల శ్రీనివాస్, మహిళా అధ్యక్షురాలు రావిరాల సంధ్యారాణి, విడెం జయప్రకాష్, కులబాంధవులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య పోరాటంలో కాంగ్రెస్ పాత్ర చారిత్రాత్మకం

పాదయాత్రలు నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

సరూర్‌నగర్, ఆగస్టు 12 ప్రభాతవార్త: నాటి బ్రిటిష్ వలస పాలకుల నుండి దేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడంలో జాతీయ కాంగ్రెస్ పోషించిన పాత్ర చిరస్మరణీయమని పార్టీ నాయకులు స్పష్టం చేశారు. ఆనాటి కాంగ్రెస్ పోరాటాన్ని ప్రజలకు గుర్తుచేస్తూ తెలంగాణ పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఆదేశాలతో నిర్వహిస్తున్న ఆజాదీ కా గౌరవ్ కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం మహేశ్వరం నియోజకవర్గంలో బడంగ్‌పేట్ కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెద్దబావి వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో బాలాపూర్‌నుండి అల్మాస్‌గూడవరకు అట్టహాసంగా ఆజాదీ కా గౌరవ్ పాదయాత్రలను నిర్వహించారు. ఈ పాదయాత్రల్లో పాల్గొన్న రంగారెడ